1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 30 ఏప్రిల్ 2023

మోకాళ్లపై కూర్చుని నిరసన



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నోటిఫికేషన్‌లో ప్రభుత్వం చెప్పినట్టు ప్రొవిషన్ పీరియడ్ పూర్తయిన వారికి రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సిద్దిపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారంగా జూనియర్ పంచాయతీల కార్యదర్శి ఇలా నిర్ణీత సమయం ముగిసినప్పటికీ ప్రభుత్వం క్రమబద్ధీకరించకపోవడం వలన నిరసనలు తెలిపాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు సిద్దిపేట అర్బన్, రూరల్, నారాయణరావుపేట మండలాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు వినోద్ ,బాలరాజు, లతా, చంద్రలేఖ, అనిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రంలో జూనియర్ కార్యదర్శులు కార్యదర్శుల తమ రెగ్యులర్ విషయమై ప్రొబేషన్ పీరియడ్ డిక్లేర్ చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలని, గత 15 రోజుల క్రితం సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వం స్పందించకపోవడంతో నిన్నటి నుండి తమ స్థానిక మండల పంచాయతీ ఆఫీసు ల ముందు సమ్మె కార్యక్రమం చేపట్టామని జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. తమ జీ ఓ వచ్చేవరకు సమ్మె కొనసాగిస్తామని కార్యదర్శుల వెంటనే పెర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా కార్యదర్శుల నాలుగు సంవత్సరాల కష్టం గుర్తించి ఎగ్జామ్ నోటిఫికేషన్ లో ప్రభుత్వం పేర్కొన్న విధంగా అందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని మండల అధ్యక్షులు జనరల్ సెక్రటరీలు జిల్లా కార్యవర్గం మరియు అందరూ జిల్లాలోని అందరూ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





నవ తెలంగాణ- దుబ్బాక: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ ఉద్యోగులుగా చేయాలని అప్పటివరకు తమ న్యాయపోరాటం ఆపమని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దుబ్బాక మండల అధ్యక్షుడు ఎం.పూర్ణచందర్ అన్నారు. తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట రెండో రోజు సమ్మెను కొనసాగించారు. తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు.అప్పటివరకు తాము విధుల్లో చేరబోమని సహాయ నిరాకరణ చేస్తున్నట్లు వెల్లడించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులను వెంటాడుతున్న వర్షం

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం



నవ తెలంగాణ-మద్దూరు

గత ఐదు రోజులుగా రైతులను వెంటాడుతున్న వర్షం ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి వడగండ్ల వర్షంతో పూర్తిగా పంట నేలమట్టం కాగా కొంతమంది రైతులు ముందస్తుగా కోసి దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఆరబెట్టుకోగా వారిని సైతం వర్షం వెంటాడుతూనే ఉంది శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని లద్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు దాన్యం ఆరబోసుగా రాత్రి కురిసిన వర్షానికి పూర్తిగా ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు నీళ్లలో నుండి ధాన్యాన్ని సేకరిస్తూ కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు తమను వర్షం వదలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చేసిన అప్పులు ఎలా తీర్చాలో వచ్చే పంటకు పెట్టుబడి ఎలా పెట్టాలో తెలియక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏ రైతును చూసిన కన్నీళ్లే కనిపిస్తున్నాయి ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకొని పెట్టుబడి సాయం అందించాలని రైతుల కోరుతున్నారు



కార్మికుల ఆరోగ్యమే లక్ష్యం

- మేడే రోజు మెడికల్ క్యాంపును
- 23 రకాల వైద్య పరీక్షలు
- నిర్మాణ కార్మికులకు మేలు
- మేడే రోజు సంగారెడ్డిలో మెడికల్ క్యాంపు
- ప్రత్యేక ఆసుపత్రులు పెట్టాలి: సీఐటీయూ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అసంఘటిత రంగం లో ఉన్న భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు అందాలపై కూలీ పని దొరకడమే గగనమైంది. నిర్మాణ రంగంలో యంత్రాలు విస్తరించాక కార్మికులకు పనులు దొరకడం కష్టంగా మారింది. అరకొర గా పని దినాలు లభించినా కూలీ గిట్టుబాటు కాదు. రెక్కాడితే తప్ప డొక్కాడనీ కడు దయనీయ పరిస్థితి. అనారోగ్యం పాలైతే అంతే సంగతులు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రవణ ఇద్దరు నిర్మాణ రంగా కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించింది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అయిన మేడే సందర్భంగా ప్రభుత్వం మెడికల్ క్యాంపులు నిర్వహిస్తుంది. కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైద్య శిబిరాలు పెట్టి వివిధ రకాల పరీక్షలు చేయాలని నిర్ణయించింది.

గుమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామిక రంగంతో పాటు నిర్మాణరంగంలో ఎంతో అభివృద్ధిని సాధిస్తుంది రియల్ ఎస్టేట్ అన్న అందుకోవడంతో బౌల్ అంతస్తుల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి అవసరాల మేరకు రవన్న ఇతర నిర్మాల రంగంలో కార్మికుల సంఖ్య కూడా పెరుగుతుంది సంగారెడ్డి లిల్లాలో 46 వేలమంది, సిద్దిపేట జిల్లాలో 65,000 మంది,, మెదక్ జిల్లాలో 22,000 మంది భవన, ఇతర నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 1.33 చాలా ఉంది కార్మికులు ఉన్నారు మీరందరికీ ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా వైద్య శిబిరాలు నిర్వహించడం తద్వారా అవసరమైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రిలో అందించడం కోసం ఏర్పాటు చేశారు. స్థానికంగా పనులు లభించకపోవడంతో ఇతర జిల్లాలు పక్క రాష్ట్రాల నుంచెల్లి భారీ ఎత్తున నిర్మాణ రంగంలోకి వలస కార్మికులు వచ్చారు. పటాన్చెరువు సంగారెడ్డి జైరాబాద్ నారాయణఖేడ్ మెదక్ నర్సాపూర్ సిద్దిపేట గజ్వేల్ 20 ప్రాంతాల్లో కార్మికులు అత్యధికంగా ఉన్నారు మీరందరికీ వైద్య సేవలు ప్రత్యక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

23 రకాల వైద్య పరీక్షలు

భావన ఇద్దరు నిర్మాణ రంగా కార్మికుల సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికులందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు సంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే ప్రక్రియ ప్రారంభమైంది ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా 23 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారు. రక్తపోటు, సుగర్, కంటి, ఇతర 23 రకాల పరీక్షలను వైద్య శిబిరాల్లో చేస్తున్నారు. గుండెకు సంబంధించిన వ్యాధులు నిర్ధారణ కోసం ఈసీజీ చేస్తారు. ఆధార్ కార్డు, నిర్మాణ రంగా కార్మికుల గుర్తింపు కార్డు ఉన్నవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంది. అనుభవాకియులైన రైతుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సిద్దిపేట మెదక్ జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన తర్వాత రిపోర్టులను కార్మికులకు అందజేస్తారు వివిధ పరీక్షల్లో వచ్చిన రిపోర్టుల ఆధారంగా కార్మికులకు వైద్యులు సలహాలు సూచనలు అందిస్తారు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తారు ఒకవేళ చికిత్సలు అవసరమైతే వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు పంపిస్తారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వైద్య సేవ లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తారు. వెల్ఫేర్ బోర్డులో నమోదైన కార్మికుల సంఖ్య ఆధారంగా ఎక్కడెక్కడ అధికంగా కార్మికులు నమోదై ఉన్నారో ఆ ప్రాంతాలను ఇప్పటికే గుర్తించారు కార్మికుల అధికంగా ఉన్న చోటనే వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వైద్య పరీక్షలు జరుగుతున్నాయి.

మేడే రోజు సంగారెడ్డిలో వైద్య శిబిరం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే రోజు సంగారెడ్డి పట్టణంలో భావన ఇతర నిర్మాణం కార్మికుల కోసం వైద్య శిబిరం నిర్వహించనున్నారు ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ ప్రారంభిస్తారు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన వైద్యుల ఆధ్వర్యంలో కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించ నిర్వహిస్తారు.

ప్రత్యేక ఆసుపత్రులు పెట్టాలి



భవన, ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం వారి కోసం ప్రత్యేక ఆసుపత్రులను ఏర్పాటు చేయాలి. నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేస్తుంది. వైద్య పరీక్షలు నిర్వహించడం చాలా మంచిది వాటి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు గురించి అవగాహన లేకపోవడం వల్ల చాలామంది కార్మికులు నమోదు చేసుకోలేదు ప్రత్యేక క్యాంపులు పెట్టి నిర్మాణరంగంలో ఉన్న కార్మికుల అందరిని సంక్షేమ బోర్డులో నమోదు చేయాలి వైద్య పరీక్షల తర్వాత మెరుగైన వైద్యం చేయాల్సివస్తే వారికోసం ప్రత్యేకమైన ఆస్పత్రులు పెట్టడం ద్వారా మాత్రమే ఉపయోగ జరుగుతుంది.

- దత్తు, జిల్లా ఉపధ్యక్షులు

కార్మికులు ఉపయోగించుకోవాలి

భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు సంక్షేమ బోర్డులో నమోదయి ఉంటే వారందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు వైద్యం అందించబడుతుంది ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని కార్మికులు ఉపయోగించుకోవాలి కార్మికులు ఎక్కువగా నమోదయి ఉన్నచోట స్థానికంగానే వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేశాం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎల్యూరు రోడ్లో నమోదైన కార్మికులు విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి అవసరమైన వైద్యాన్ని ప్రభుత్వ ఆ సుపత్రిలో పొందాలి.

- యాదయ్య, సహాయ లేబర్ కమిషనర్



సీఎం కేసీఆర్ నిరుపేదల పెన్నిధి

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- సదాశివపేట పట్టణ, మండలానికి చెందిన 500 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ

నవ తెలంగాణ- సదాశివపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ పథకంలో భాగంగా నిరుపేదలకు, నివాసం లేని ప్రజలకు సీఎం కేసీఆర్ పెన్నిధి అని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం సదాశివపేట పట్టణం. మండల గ్రామాల పేదలకు 500 డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి హరీశ్‌రావు. రాష్ట్ర హైడ్లు కార్పొరేషన్ చైర్మన్ చింతప్రభాకర్. జిల్లా కలెక్టర్ శరత్ హాజరయ్యారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు జిల్లాలోని రాఘవాపూర్‌లో నిర్వహించే కుంభమేళా హారతి కార్యక్రమానికి వెళ్లారు. అనంతరం చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లతో పాటు చీర, పంచ, మిఠాయి ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో రూ.338 కోట్లతో 5,440 డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించినట్లు తెలిపారు. సదాశివపేట పట్టణంలో ప్రస్తుతం 500 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించామన్నారు. స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రూ.మూడు లక్షలు అందిస్తుందన్నారు.



జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణం మండలం గ్రామాలకు చెందిన 500 మంది లబ్ధిదారులకు రూ.30 కోట్ల రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను లబ్ధిదారులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి. ఆర్డీవో నాగేష్. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్. వైస్ చైర్మన్ పట్నమాణికం. సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి. ఆలయ చైర్మన్ గ్రంథాలయ చైర్మన్ నరహరెడ్డి. సదాశివపేట పురపాలక సంఘం పురపాలక సంఘం చైర్ పర్సన్ పిల్లోడు జయమ్మ. ఎంపీపీతొంట యాదమ్మ.వైస్ చైర్మన్ చింత గోపాల్. తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి. కమిషనర్ కృష్ణారెడ్డి. పట్టణ మండలపార్టీ అధ్యక్షులు చీల మల్లన్న. పెద్దగుల్ల ఆంజనేయులు. ప్రధాన కార్యదర్శులు. పిల్లిగుండ్ల వీరేశం. ఎండి ఆరిపోద్దిన్. కౌన్సిలర్లు పిల్లోడివిషనాథం. విద్యాసాగర్ రెడ్డి. పులిమామిడి రాజు. గుండు రవికుమార్. ఇంద్ర మోహన్ గౌడ్. చౌదరి ప్రకాష్. చింత సాయికుమార్. బిఆర్ఎస్ నాయకులు చింత సాయికుమార్,యువత అధ్యక్షుడు బిట్ల ప్రేమ్ కుమార్. మోబిన్. సమ్మె నస్రిన్. కోఆప్షన్ సభ్యులు అంజయ్య కలీం పటేల్. గారెలు తుల్జారం. వాజిద్. సాతాని శ్రీశైలం పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకుల అరెస్టును ఖండించిన జిల్లా కమిటీ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో శనివారం మంత్రి హరీశ్‌రావు పర్యటన సందర్భంగా.. సదాశివపేట ఏరియా కార్యదర్శి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వి. ప్రవీణ్ కుమార్‌తో పాటు, పలువురు పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అనేక రకాల హామీలు ఇచ్చి.. నేడు ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నదన్నారు. పేదలకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం సీపీఐ(ఎం) పోరాడుతున్నదన్నారు. ప్రశ్నించే వారిపై ప్రభుత్వం పోలీసులను పెట్టి.. ప్రజల పక్షాన పోరాడుతున్న వారిని నిర్బంధించాలనుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. అరెస్టులు, నిర్బంధాలు ప్రజల పోరాటాలను ఆపలేవని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు.

సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద సంబురాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

టీఐడీసీ పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో చుక్క రాములు ఘన విజయాన్ని పురస్కరించుకుని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యాలయం వద్ద స్వీట్లు పంచుకుని సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ.. టీఐడీసీలో వరుసగా నాలుగుసార్లు సీఐటీయూనే గెలిపించినందుకు కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. కాగా కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికవర్గం గుణపాఠం చెప్పిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి కార్మికులు వెంకటేష్, మహేందర్, లక్ష్మణ్, యాదయ్య, అశోక్, రాజు, సురేష్, మహేష్ పాల్గొన్నారు.

ప్రాజెక్టులతో రాష్ట్రం సస్యశ్యామలం.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ గజ్వేల్, రాయపోల్


ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం పచ్చని పంటలతో సస్యశ్యామలంగా మారిందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్, రాయపోల్ మండలాల్లో ఆయన పర్యటించి ప్రాజెక్టులను, కెనాల్సిన్, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల్లో తెలంగాణలో ఎవరికి సాధ్యం కానీ ప్రాజెక్టులు కేసీఆర్ తో సాధ్యమైనాయని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుల క్రింద ఉన్న కెనాల్సుకు ముఖ్యమంత్రి పేరు పెట్టాలని ఆయన కోరారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానం సాధించింది అన్నారు. మల్లన్న సాగర్ నుండి 6000 క్యూసెకులు కెపాసిటీ కాలువను డిజైన్ చేసినట్లు ఆయన చెప్పారు. అందరూ బాగానే మూడు వేల క్యూసెక్కులు హల్దీ వాగు ద్వారా నిజాంసార్ ప్రాజెక్టులోకి మరో 3000 సింగూరు ప్రాంతానికి వెళ్తున్న అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని రెండు లక్షల ఎకరాలకు ఆయకట్ట సాగుకు సాగునీరు అందుతుందని ఆయన చెప్పారు. బాన్సువాడ నియోజకవర్గ ంలో భూములకు సాగునీరు అందించేందుకు జరుగుతున్న పనులను పరిశీలించేందుకు ఇక్కడికి వచ్చినట్లు ఆయన చెప్పారు. పనులు శరవేయంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి కాలువ ద్వారా సాగునీరు అందుకే 12 నియోజకవర్గాల్లో 10 లక్షల ఎకరాలకు పరోక్షంగా సాగునీరు అందుతుందన్నారు. రైతు సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పర్యటనలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జూకల్ ఎమ్మెల్యే హనుమంత సండే, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షులు అంజిరెడ్డి, సాగునీటి శాఖ అధికారులు మురళీధర్, అజయ్, గజ్వేల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.





మల్లన్న సాగర్ కెనాల్‌ను పరిశీలించిన స్పీకర్ పోచారం


నవ తెలంగాణ కొండపాక: తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోలు శివారులో గల మల్లన్నసాగర్ నుండి కామారెడ్డి కి నీరు విడుదల చేసే కెనాల్‌ను శనివారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో మల్లన్న సాగర్ నిర్మాణం గురించి మ్యాప్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. స్పీకర్ వెంట నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ సర్పంచులు కిరణ్ కుమార్ చారి మహిపాల్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి

నవ తెలంగాణ మెదక్ టౌన్



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లాలోని కెవల్ కిషన్ భవన్‌లో ఆయన మాట్లా డుతూ గత రెండు రోజుల నుండి నిరవ ధిక సమ్మెను కొనసాగిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నమని అన్నారు. జిల్లాలో 469 గ్రామపంచాయ తీలకుగాను ఇందులో 331 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారని, మిగతా 41 మంది కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం జూనియర్ పంచాయతీల నియామకంలో ఎంపికైన కార్యదర్శులకు మూడేళ్ల కాంట్రాక్ట్ గడువు ఇచ్చిందని తెలిపారు. ఆ తర్వాత వారి పనితీరును బట్టి పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాల్సి ఉందని, మూడేళ్ల ముగిసిన ప్రభుత్వం 26 జీవోతో మరో ఏడాది గడువు పెంచిందని తెలిపారు. ఆ గడువు కూడా ఏప్రిల్ 11తో ముగిసిందని తెలిపారు. జూనియర్ కార్యదర్శు లను మాత్రం రెగ్యులర్ చేయలేదన్నారు. పల్లెల ప్రగతికి కీలకంగా మారిన కార్యదర్శులపై ప్రభుత్వ తీరును మార్చుకోవాలని హితవు పలుకారు. ఇప్పటికే గ్రామాల్లో పక్కాగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు సమ్మెతో నిలిచిపోయాని వెంటనే ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి జీవోను విడుదల చేయాలని తెలిపారు. గడచిన నాలుగు సంవత్సరాల ప్రొబెషనరి కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, ప్రస్తుతం పని చేస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శు లను అందరినీ జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేసి పనిచేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్ లో భాగంగా పరిగణించాలని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతి కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్ ని నిర్ధారించి ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని సూచించారు. 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సీఐటీయూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.


మేడే ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మేడేను సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు ప్రజలు రైతాంగం జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా కార్మిక దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా అన్ని గ్రామాలలో వాడవాడన ఎర్రజెండాలెత్తి కార్మికుల ఐక్యతను చాటాలని తెలిపారు. బీజేపీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. రాబోవు కాలంలో కార్మికుల హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి కమిటీ సభ్యులు ఎండి షఫీ జక్కుల ఎల్లయ్య బెజడి మల్లారెడ్డి ఎల్ల స్వామి కనకయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.


నాట్య విజ్ఞాన్ గోనె మౌనికకు డాక్టరేట్



నవ తెలంగాణ - సిద్దిపేట

ఇచ్చా ఫౌండేషన్ అసోసియేటెడ్ విత్ ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సిద్దిపేట జిల్లాకు చెందిన నాట్య విజ్ఞాన్ గోనె మౌనిక ను కళా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డా. కె.ఎ మనోకరన్, ఆసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు జీనురామశర్మ ఇచా ఫౌండేషన్ ఆఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పి.పురుషోత్తం, కన్నడ సినీ నటి హెచ్.ఎం మీనాక్షి, లయన్ డా. ఆకుల రమేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. సిద్దిపేట ఏసీఎ చెల్ల దేవా రెడ్డి, కళ అశోక్ నక్క , శివ్వా శివకుమార్, వాడకట్టు మురళీ, సరస్వతి రామశర్మ ,అంకిల్లా నర్సింహా రెడ్డి, దొంతి రవిలు మౌనికను అభినందించారు.

పోషకాహారం తీసుకోవాలి




నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

పిల్లలు, గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు పోషక ఆహారం తీసుకొని శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుకోవాలని సర్పంచ్ వంగ లక్ష్మి అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి అంగన్వాడి కేంద్రంలో బొగ్గులోని బండ , మిట్టపల్లి అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ప్రీ స్కూల్ డే మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి సంబంధించిన పోషక ఆహారాల గురించి వివరించారు. ప్రాథమిక విద్యకు అంగన్వాడీ పిల్లలను సంసిద్ధం చేయడానికి టీచర్లు పిల్లలకు ఇప్పటినుండే సృజనాత్మకత ఆట పాటల ద్వారా విద్యా బోధన చేస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు అసైన్మెంట్ కార్డ్స్ ను అందజేశారు. అంగన్వాడీ టీచర్స్ ,స్వప్న ,పద్మావతి ,మంజుల ,శోభ ఎల్లమ్మ ,విజయ, ఆశ వర్కర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మే డే వారోత్సవాలను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవ తెలంగాణ -గజ్వేల్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను కార్మికులు రైతాంగం వ్యవసాయ కూలీలు జయప్రదం చేయాలని, వాడవాడన జెండావిష్కరణలు గ్రామసభలు ప్రదర్శనలు నిర్వహించాలని సీ ఐ టీ యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య శ్రామిక ప్రజానీకానికి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. పోరాడి తెచ్చుకున్న అనేక రకాల చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని శ్రామికులకు రైతాంగానికి ఉపాధి కూలీలకు నష్టం చేసే విధంగా కార్మిక కోడలు వ్యవసాయ చట్టాలు విద్యుత్ సాధన చట్టం ఉపాధి హామీ పథకంలో నిధుల కోత నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై భారం మోపుతుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు 11 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసిన ప్రభుత్వం ప్రజలపై పన్నులు, సెస్ రూపాలలో భారం వేస్తూ దోచుకుంటున్నదని అన్నారు. ప్రజల సొమ్ముతో పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వేలు విమానం రక్షణ శాఖ పరిశ్రమలు బ్యాంకులు రకరకాల పరిశ్రమలను కారు చౌకగా అదానికి కట్టబెడుతోందన్నారు. 8 గంటల పని విధానం రద్దు చేసి 12 గంటల పని కోసం ప్రయత్నం చేస్తోందన్నారు.



విద్యుద్ఘాతంతో వస్తువులు దగ్ధం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇంట్లోని వస్తువులు దగ్ధమ య్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. శనివారం ఉదయం శ్రీకాంత్ అనే వ్యక్తి రోజువారీగా ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లాడు. భారీ వర్షం కారణంగా మూడు, నాలుగు రోజులుగా కాలనీలో విద్యుత్ తరచూ పోవడం రావడంతో పాటు.. ఓల్టేజ్ సైతం ఎక్కువ తక్కువగా వస్తున్నది. అయితే శనివారం ఉదయం సైతం భారీవర్షం కారణంగా విద్యుత్ అధికారులు కరెంటు ఆపేశారు. కొన్ని గంటల తర్వాత విద్యుత్ రాగా.. ఇంట్లో వైర్లు కాలి షార్ట్ సర్క్యూట్ అయింది. దీంతో టీవీ, స్టెబిలైజర్, మంచం, బట్టలు, పుస్తకాలు, వివిధ వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. విద్యుత్ హెచ్చుతగ్గుల మూలంగానే ఈ షార్ట్ సర్క్యూట్ అయి ఉండొచ్చని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. వెంటనే పక్క భవనంలో ఉన్న వ్యక్తులు గమనించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. తద్వారా పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్ అధికారులు నాణ్యమైన విద్యుత్‌ని అందిస్తే బాగుంటుందని కాలనీ వాసులు కోరుతున్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలో ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-హీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని స్థానిక ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా హైదరాబాదులోని టీ హబ్ 2.0ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ హరి కుమార్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత సాంకేతిక నైపుణ్యంతో దేశంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ టెక్నాలజీ రంగానికి సంబం ధించిన ఒక కేంద్ర బిందువుగా తెలంగాణ ప్రభుత్వం ఈ హబ్‌ను నిర్మించిం దన్నారు. ఈ పర్యటనలో భాగంగా టీ హబ్‌ను సందర్శించిన విద్యార్థులు అక్కడ నూతనంగా స్థాపించిన ఐటీ కంపెనీల అధికారులను కలిసి కంపెనీల గురించి అడిగి తెలుసుకున్నారు. టీ హబ్ సందర్శించిన విద్యార్థులకు గైడ్ శ్రీనివాస్ ప్రాజెక్టర్ సహాయంతో విద్యార్థులకు టీ హబ్ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ పర్యటనలో కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ బి.నర్సింలు, నికిత తదితరులు పాల్గొన్నారు.



కోమాలోకి వృద్ధురాలు.. ప్రాణాలు కాపాడిన మెడికవర్ వైద్యులు

నవతెలంగాణ-రామచంద్రాపురం

అనారోగ్యంతో బాధపడుతుతూ కోమాలోకి వెళ్లిన ఓ వృద్ధిరాలికి మూడు వారాల పాటు మెడికవర్ వైద్యులు మెరుగైన వైద్యం అందజేసి.. ఆమె ఆరోగ్యాన్ని నిలబెట్టారు. వివరాల్లోకి వెళ్తే.. సావిత్రి అనే 62 ఏండ్ల వృద్ధురాలు ప్రాణాప్రాయ స్థితిలో రామచంద్రాపురంలోని మెడికవర్ హాస్పిటల్స్‌కి అత్యవసర విభాగానికి వచ్చింది. రెండు కిడ్నీల్లో ఇన్ఫెక్షన్ మరియు నియంత్రణ లేని డయాబెటిస్, హైబిపి, రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ తో ఆమె బాధపడుతున్నది. ఇన్ఫెక్షన్ ముదిరి రక్తంలో చీము పట్టడంతో బ్రెయిన్‌కి ఇన్ఫెక్షన్ అయి, అది అన్ని అవయవాలకు సోకి ప్రమాద స్థితికి చేరుకొని కోమాలోకి వెళ్ళారు. అటువంటి స్థితిలో మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి ఆమెను తీసుకువ చ్చారు. ఎమర్జెన్సీ డాక్టర్ల బృందం సకాలంలో స్పందించి యూరాలజిస్ట్ డాక్టర్ రవితేజ రామిశెట్టి నేతృత్వంలో పేషెంట్‌ని ఇంట్యూబేషన్ చేసి వెంటిలేటర్ మీద ఉంచి మెరుగైన వైద్యం అందించారు. డాక్టర్లు, సిబ్బంది అనుక్షణం పేషంట్ నీ పర్యవేక్షించగా పరిస్థితి నెమ్మదిగా మెరుగుపడి అనంతరం వెంటిలేటర్ తీసేశారు. దాదాపు మూడు వారాల చికిత్స అనంతరం ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడింది. ఈ సందర్భంగా సెంటర్ హెడ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన డాక్టర్లచే, 24/7 ఎమర్జెన్సీ సేవలు వల్ల మెరుగైన ట్రీట్మెంట్ చేసేందుకు సాధ్యపడుతున్నాయన్నారు.



పీఎం జీవనజ్యోతి బీమా యోజనపై అవగాహన

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని బిలాల్పూర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ గజేంద్ర సోలానికి శనివారం రైతులతో సమావేశం నిర్వహించి.. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన వార్షిక ప్రీమియంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఏడాదికి రూ.20, రూ.వేయి ప్రీమియం కడితే... రూ.20కి రెండు లక్షల బీమా, వేయికి రూ.20 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. 18 నుంచి 50 ఏండ్ల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు.. వారి తరువాత వారి కుటుంబ సభ్యులకు భీమా సొమ్ము లబిస్తుందన్నారు. అలాగే 18 నుంచి 65 ఏండ్లు వయసు గల బ్యాంకు ఖాతాదారులకు దుర్ఘటన స్థాయి వైకల్యానికి కూడా బీమా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ కీర్తివర్ధన్ రెడ్డి, సర్పంచ్ ఎం.నర్సింలు, ఉప సర్పంచ్ శైలజ నర్సింలు, రవి, రాజు, రైతులు లాలప్ప, నర్సింలు తదితరులు పాల్గొన్నారు



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని సోలక్‌పల్లి గ్రామంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ నేత జిన్నారం వెంకటేశం గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతుల అభివృద్ధి కోసం విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెడుతున్నద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, పలువురు రైతులు, ఐకేపీ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎర్రకుంటను కబ్జా నుంచి కాపాడాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఎర్రకుంటను కబ్జా నుంచి కాపాడాలని.. ఈ మాయం చేసి విల్లాలు నిర్మిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, 16వ వార్డు కౌన్సిలర్ వి చంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. బొల్లారంలోని సర్వే నెంబర్ 82లో ఎర్రకుంట ఉండేదని తాము చిన్నప్పుడు నుండి చూస్తున్నామని.. గత రెండేళ్లుగా కొందరు ఎర్రకుంట కబ్జా చేసి విల్లాలను నిర్మిస్తున్నారన్నారు. ఇందులో అధికారుల, రాజకీయ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. కుంటను కబ్జానుండి కాపాడే వరకు ఉద్యమం తప్పదన్నారు. హెచ్ఎండిఏ జియో ట్యాగ్ చేసిన కుంటను సైతం కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. ఇంత జరుగుతన్నా ఇరిగేషన్, రెవెన్యూ, హెచ్ఎండిఏ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ ,ఇరిగేషన్, అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ఎర్రకుంటపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదన్నారు.



బీఆర్ఎస్ నాయకుల పై ఆరోపణలు సరికాదు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట బీఆర్ఎస్ నాయకులపై జోగిపేట 17వ వార్డు కౌన్సిలర్ చిట్టిబాబు చేసిన ఆరోపణలు అవాసవామని జోగిపేట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు సార శ్రీధర్, మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం, మాజీ మార్కెట్ చైర్మన్ నాగభూషణం, మాజీ ఎంపీపీ రామ గౌడ్‌లు అన్నారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. నిరాధారణమైన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తాము గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలుపు కోసం పని చేశామని, ఇప్పుడు కూడా బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసమే పని చేస్తున్నాము తప్పా.. ఎలాంటి ప్రలోభాలకు లొంగి కాదన్నారు. మాపై చేసిన ఆరోపణలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ మల్లిఖార్జున్ గుప్త, , మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ , మాజీ కౌన్సిలర్ గోపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల అనిల్ , ఖాజా పాషా, సుధాకర్ గౌడ్, బిర్ల శంకర్, రమేష్ నాగరాజు, జహంగీర్ ఖాన్, రఫీఖ్, అలీషా ఖాన్,బాబా, తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలు, జొన్నలు, పొద్దు తిరుగుడు కోసం

జిల్లాలో 9 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- మొక్కజొన్నకు క్వింటాకు రూ.1962, జొన్నలకు రూ.2970, పొద్దుతిరుగుడుకు రూ.6400 మద్దతు ధర
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో మొక్కజొన్నలు, జొన్నలు పొద్దుతిరుగుడు పంటల కొనుగోలుకు 9 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్లో వ్యవసాయ, మార్క్ఫెడ్, మార్కెటింగ్, సహకార, ఎస్ డబ్ల్యూ సి,తదితర శాఖల అధికారులతో జొన్నలు, మొక్కజొన్నలు, పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా పంటల కొనుగోలుకు జిల్లాలో 9 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో 5890 ఎకరాల్లో ఎకరాల్లో మొక్కజొన్న, 2974 ఎకరాల్లో జొన్న పంట, 269 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంట సాగైందని.. ఆయా పంటలు సుమారు 68,559 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చే అవకాశమున్నట్లు అంచనా ఉందన్నారు. ఆ మేరకు ఆయా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా బొక్కస్ గావ్, సదాశివపేట, ఇప్పెపల్లి, పీచేరాగడ్, ఝరాసంఘం, కృష్ణాపూర్, ఏడాకులపల్లి, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నిజాంపేట్‌లో, మార్క్స్(వరం) ద్వారా రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కొనుగోలు కేంద్రాలు ఏర్పా టు చేస్తున్నట్లు తెలిపారు .కొనుగోలుకు సంబంధిత అధికారులు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండా లని అధికారులకు సూచించారు. ప్రభుత్వం మొక్కజొ న్నల కు క్వింటాలుకు రూ.1962, జొన్నలకు రూ.2970 మద్దతు ధర ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవస రమైన టార్పాలిన్లు, డిజిటల్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారికి సూచిం చారు. అదేవిధంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఫైనలైజ్ చేసి రవాణా ఏర్పాట్లు చేయాలని, గోడౌన్లను గుర్తించాలని సూచి ంచారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఆయా ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతుల కు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాం టి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోళ్ల విజయ వంతంగా పూర్తి చేయాలని సూచించారు. మార్క్ ఫెడ్ ద్వారా శనిగలు కొనుగోలు చేస్తున్నారని,ఎవరేని రైతులు ఇంకా శనిగలు అమ్మని వారు ఉంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ఈ రెండుమూడు రోజుల లోపు మద్దతు ధరకు అమ్ముకోవచ్చన్నారు. ఈ సమావేశంలో మార్క్ఫెడ్ అధికారి శ్రీదేవి, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, జిల్లా సహకార అధికారి తుమ్మ ప్రసాద్, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజర్ బజార్, మార్కెటింగ్ శాఖ ప్రతినిధి మల్లికార్జున్ పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పోటీ పరీక్షలకు సంబంధించి ఫౌండేషన్ కోర్స్ నిర్వహిస్తున్నారన్నారు. సంగారెడ్డి జిల్లాకు సంబంధించి వందమంది అభ్యర్థులకు ఈ ఫౌండేషన్ కోర్సులో అవకాశం ఉంటుందన్నారు. ఈ కోర్స్‌కు జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఆసక్తి, అర్హులైన అభ్యర్థులు మే,14 లోగా www.tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలన్నారు.

మే, 9న సదరం శిబిరం

నవతెలంగాణ-సంగారెడ్డి

మే 9న (రెండో మంగళవారం) సదరం శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత స్లాట్స్ మే, 2న కేటాయిస్తారన్నారు. అభ్యర్థులు మీసేవా ద్వారా స్లాట్స్ బుక్ చేసుకుని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించు సదరం క్యాంపునకు హాజరుకావాలని ప్రకటనలో పేర్కొన్నారు.



గాయపడిన యువకుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రానికి చెందిన బడంపేట సురేష్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా.. కుడి కాలు విరిగింది. ఈ విషయం ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు శనివారం రూ.15వేల సాయాన్ని దవాఖానా ఖర్చుల కోసం బాధిత కుటుంబానికి నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన నాయకులు, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారల మల్లేష్, జింక గోపాల్, ఎల్లబోయిన వెంకటేష్, దేవునిచెరువు నర్సింలు, తుడుం శ్రీనివాస్, సురేష్, దయానంద్, శంకర్, నర్సింలు, శ్రీశైలం, నరేందర్ గౌడ్, ఆంజనేయులు, మోసిన్, సత్యనారాయణ చారి, రమేష్, ప్రకాశ్, రాజు, మల్లేష్, రవి, జీతయ్య, సల్మాన్ పాల్గొన్నారు.

దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తయారవ్వాలి

- జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి
- జోగిపేటలో ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట

నేటి యువత దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తయారు కావాలని సంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి అన్నారు. జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఉమ్మడి మెదక్‌జిల్లా కబడ్డీ పోటీల ప్రారంభ కార్యక్ర మానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. క్రీడాకారుల కోసం ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులు ఉత్సా హంగా పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. క్రీడల్లో రాణించాలంటే శారీరకంగా ఎదగాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజవన్నారు. జిల్లాలో ఎక్కడ క్రీడలు జరిగిన తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కౌన్సిలర్ నాగరాజును అభినందించారు. కబడ్డీ ఆట ఎంత కష్టంగా ఉంటుందో అంతే ఇష్టంగా ఆడాలనా న్నరు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అక్కడక్కడ సౌకర్యాలు లేక క్రీడాకారులు నిరుత్సాహంగా ఉన్నారని, ప్రభుత్వం వాటిని గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటుందన్నారు. కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు మాట్లాడుతూ.. జోగిపేట జై హనుమాన్ యూత్ యువకులు తన వద్దకు వచ్చి కబడ్డీ క్రీడలకు సహకారాన్ని అందించాలని కోరడంతో తాను ముందుకు వచ్చానన్నారు. క్రీడలకు పట్ల తాను క్రీడాకారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం క్రీడా పోటీలను జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు శాలువా మేమంటలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎంపీడీవో సత్యనారాయణ, మున్సిపల్ ఏజీపీ హరి నారాయణ వర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, భవాని నాగం త్సం గౌడ్, రేఖ ప్రవీణ్, దుర్గేష్, మాజీ ఎంపీపీ రామ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, సంతోష్, షకీల్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు రంగా కిషన్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, కోచ్ జుట్టు వరప్రసాద్, జై హనుమాన్ యూత్ సభ్యులు రాకేష్, మహేందర్, భాను, అనిల్, భీమ్‌రాజ్ పాల్గొన్నారు.





చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-పటాన్‌చెరు

రైతన్న ఆరుగాలం కష్టించి పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పటాన్‌చెరు, ముత్తంగి, లక్డారం, భానూరు గ్రామాల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా సీఎం కేసీఆర్ ఇప్పటికే రైతుబంధు, రైతు బీమా పథకాలతో పాటు కనీస మద్దతు ధర అందించడంతోపాటు రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సకాలంలో రైతులకు డబ్బులు చేరేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు తరలించే ముందే ధాన్యంలో తేమ లేకుండా చూడాలని రైతులను సూచించారు. ఎ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2060, కామన్ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2040 రూపా యలు మద్దతు ధర చెల్లించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట రెడ్డి, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ రాఘ వేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటర్ లిస్ట్ తయారీకి అందరూ సహకరించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలోని ఓటర్ లిస్ట్ సజావుగా తయారయేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆర్డీవో రమేష్ బాబు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన మాటాడారు. కొత్త ఓటరుగా చేరేందుకు 18 ఏండ్లకు మూడు నెలలు ముందుగానే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓటర్ లిస్ట్‌లో ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి, వివాహం చేసుకొని వెళ్లినవారి పేర్లను తొలగించేందుకు వివిధ పార్టీల నాయకులను నియమించకుంటే ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 240 మంది డబుల్ ఓటర్లను గుర్తించినట్టు తెలిపారు. ఒకే ఫోటోతో రెండు రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని గుర్తించి.. వాటిపై విచారణ చేపడుతున్నామన్నారు. 672 దరఖాస్తులు వచ్చాయని.. వాటని సమగ్రంగా విచారణ జరుపుతున్నావన్నారు. జూన్ మొదటి వారంలో జిల్లా కేంద్రంలో ఈవీఎంల పై తనిఖీ జరుగుతుందని.. వీటిని వివిధ పార్టీ నాయకులు కూడా పరిశీలించవచ్చన్నారు. కొత్త ఓటర్ ఫామ్ నెంబర్ 7, కలెక్షన్ కోసం 8 నింపి తక్షణమే బిఎల్ఓ ల ద్వారా అందించాలన్నారు. నియోజకవ ర్గంలో 2,40,254 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇంకా దరఖాస్తులు వస్తున్నాయని.. వాటిని కూడా విచారణ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డ్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్, వివిధ పార్టీల నాయకులు సుదీర్, బండారి నర్సింలు, నరసింపరెడ్డి, గోపాల్, మోయుద్దిన్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.



రెండోరోజుకు పంచాయతీ కార్యదర్శుల నిరసన


జహీరాబాద్


నారాయణఖేడ్


గుమ్మడిదల


మునిపల్లి

నవతెలంగాణ-జహీరాబాద్

తమ నాలుగేండ్ల ప్రొహిబిషనరీ కాలాన్ని సర్వీస్ సమయంగా గుర్తించి.. వెంటనే తమను రెగ్యులరైజ్ చేయా లని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెకు దిగిన విషయం విధితమే.ఈ నిరసనలో రెండోరోజైన శనివారం..వారి సమ్మెకు పలువురు మద్దతు తెలిపారు.

జహీరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవదిక సమ్మెకి సీనియర్ పంచయతీ కార్యదర్శులు వీరేశం, చంద్ర శేఖర్ హనుమంతు భాగ్యలక్ష్మి, సరస్వతి, సత్వార్ సర్పంచ్ మాణి కొరెడ్డి, వివద గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లులు, కంప్యూటర్ ఆపరేటర్స్ సంఘీ భావం తెలిపి నిరసనలో పాల్గొన్నారు. అనంతరం సీనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు హనుమంతు మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతీ సంక్షేమ కార్యక మాన్ని గ్రామాల్లో సజావుగా అమలుపరిచేందుకు పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న కృషి అందరికీ తెలుసన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరిస్తే వారి పని విధానంలో ఇంకా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచయతీ కార్యదర్శులు అధ్యక్షులు బీరప్ప ఉప అధ్య క్షులు శృతి , మక్సూదు స్వరాజ్ ,శివకుమార్, భీమ్ రావు నరేష్ మారుతి, ఆదిత్య, వికాస్, సమత, రాధిక, వసంత పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శుల నిరవేదిక సమ్మెకు ఎంపీడీవో చంద్రశేఖర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది సంఘీభావం ప్రకటించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లు న్యాయమైనవేనని.. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి తగు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : ఖేడ్ నియోజకవర్గంలోని ఎంపీడీఓ ఆఫీస్ పక్కన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రవికుమార్ ఆధ్వర్యంలో చేస్తున్న శాంతియుత నిరాహార దీక్షకు ఈజీఎస్‌స్టాఫ్, ఏపీఓ మాణిక్ రావు, ఈసిఈసిలు నవీన్, టీఏలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో ప్రభుత్వం మూడేండ్ల రిక్రూట్మెంట్ అని జీఓ విడుదల చేసిందన్నారు. కానీ నాలుగేండ్లు గడిచినా.. ఇప్పటికీ వారిని రెగ్యులరైజ్ చేయకపోవడం సరికాదన్నారు. టీఏలు ప్రహలదు, ప్రకాష్, బన్సీ, ఎఫ్ఏలు, మేట్లు, జేపీఎస్‌లులు నిరసనలో పాల్గొన్నారు. శ్రీనివాస్, సాయి, జనార్ధన్‌రెడ్డి, శివశంకర్, సంతోష్, శ్రీశైలం, రమేష్, సల్మా, విజయలక్ష్మి, నగలష్మి, జ్యోతి, రాణి, జేపీఎస్, ఓపిఎస్ భార్గవి, సుమలత,తనజీ, గణపతి, గలయ్య వినయ్ తదితరులున్నారు.


జోగిపేట : స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు రెండోరోజు చేపట్టిన సమ్మెకు టీపీఎస్ఏ జిల్లా అధ్యక్షులు రమేష్ , అందోల్ మండల్ సీనియర్ పంచాయత్ కార్యదర్శులు సమ్మె కు మద్దతు ప్రకటించి సమ్మెలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినీత్, కృష్ణ, సాయి, నరసింహ గౌడ్, మనోజ్, మీన, శ్రీ హర్ష, భాగ్యలక్ష్మి, పుష్పలత, పవన్, అశోక్, రాము,నాగరాజు,నర్సింలు, ప్రదీప్, లింగాగౌడ్ పాల్గొన్నారు.

మునిపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు మద్దతు తెలిపారు. అనంతరం ఇంచార్జిలుగా కేటాయించిన గ్రామాలకు తాము విధులు చేపట్టబోమని ఎంపీడీఓ అంజనీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేపీఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు నీరుడి రాజు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ సమయం పూర్తైనా ప్రభుత్వం రెగ్యులర్ చేయడంలో కాలయాపన చేస్తోందన్నారు. వెంటనే రెగ్యు లర్‌చేస్తూ జీవోను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి వీరేశం, ఉపాధ్యక్షురాలు సరిత, మండల కోశాధికారి రాజ్ కుమార్, సభ్యులు శ్రీకాంత్, రమేష్, ఆనంద్, వాణి, సుమలత, నజియా, లక్ష్మి, సంతోష, షజహాన్, అక్తర్. అనిల్, రామ్, రవి. సునీత పాల్గొన్నారు.


జోగిపేట


న్యాల్‌కల్

న్యాల్‌కల్ : మండలంలో రెండోరోజు విధులకు దూరంగా ఉండి సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు బీజేపీ పార్టీ మద్దతు తెలిపింది. ఈ బీజేపీ మండల నాయ కుడు మల్లేష్ మాట్లాడుతూ.. జూనియర్ కార్యదర్శుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికా దన్నారు. వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని.. లేని యెడల సమ్మె తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో బీజేపీ నాయకులు ఓంకార్ యాదవ్, నర్సింలు ఉన్నారు. ఈ నిరసనలో జూనియర్ కార్యదర్శుల మండలాధ్యక్షుడు సంతోష్ కుమార్, చరణ్‌రాజ్, క్రిష్ణ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీవీఆర్ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఫెలో అవార్డు

నవ తెలంగాణ నర్సాపూర్



నర్సాపూర్ పట్టణం సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అప్పలనాయుడుకు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ద్వారా ఫెలో అరుదైన అవార్డు దక్కింది. ఈ అవార్డును ఈనెల 28న హైదరాబాదులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో జరిగిన ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో హైదరాబాద్ జెఎన్టియు వైస్ ఛాన్సలర్ నరసింహారెడ్డి చేతుల మీదుగా అప్పలనాయుడు అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న అప్పలనాయుడును కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజీవ్ దూబేలు అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అప్పలనాయుడు మాట్లాడుతూ కెమికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ప్రొఫెసర్ రాధిక, సహోద్యోగులు. కళాశాల యాజమాన్యం సహకారంతో తనకు ఈ అవార్డు దక్కిందని అన్నారు.

సొసైటీలో తప్పు చేస్తే ఆస్తులు అమ్ముకొని కడతా

సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-కొడిపల్లి



స్పందన

మహమ్మద్ నగర్ సొసైటీలో తాను ఏదైనా తప్పు చేస్తే తన ఆస్తులు అమ్ముకొని కడతానని మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం డీసీసీబీ బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సొసైటీ రైస్ రైస్ మిల్లర్ల కుమ్మక్కు అనే వార్తకు స్పందిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో డిసిసిబి వైస్ చైర్మన్‌గా పదవులు అనుభవించానని ప్రస్తుతం సొసైటీ చైర్మన్‌గా పనిచేస్తున్నా ఇప్పటివరకు తనపైన ఎలాంటి ఆరోపణలు లేవన్నారు. ఏదైనా తప్పు చేస్తే తమ సొంత ఆస్తులు అమ్మి సొసైటీకి చెల్లిస్తానన్నారు. ప్రస్తుతం కొనుగోలు సెంటర్లో బస్తాకి 41 కిలోల 300 గ్రాములు ఇవ్వాలని నిర్ణయం చేసినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు సెంటర్లలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నా చిన్నం రెడ్డి డైరెక్టర్ రాములు సీఈఓ దుర్గయ్య సుధాకర్ విష్ణు పాల్గొన్నారు.

ఐకేపీ వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-టేక్మాల్



వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని టేక్మాల్ మండల ఐకేపీ వివోల యునియన్ అధ్యక్షురాలు స్వరూప డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు శనివారం సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కమిటీ వివోఏల సంఘం పిలుపుమేరకు మండలంలోని గ్రామ సర్పంచ్‌లకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. సమ్మెలో పాల్గొన్న వీఏవోలకు సర్పంచ్‌లు మద్దతు తెలపాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేర్చడంలో ఎంతో కష్టపడుతున్నామని తమకు శ్రమకు తగ్గ వేతనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రూ.3900తో వేతనం వెట్టిచాకిరి చేస్తున్నారని, చాలీ చాలని వేతనంతో కుటుంబ పోషణ భారంతో అనేక ఇబ్బందులు పడుతున్న వివోఏ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కనీస వేతనం రూ.18500లను ప్రభుత్వం ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, సంజీవరెడ్డి, అశోక్ జగదాంబ, ప్రమోద్, మంజుల సాయిలు, తదితరులు పాల్గొన్నారు

పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-చేగుంట



మన ఊరు మనబడి ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిందని,మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. చేగుంట మండలం చందాయ పేట గ్రామంలో శనివారం ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి పనులను టీఎస్ ఈ డబ్లు ఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి మరియు మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రథమ సింగ్ జరిగిన పనులను పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, అండర్ డ్రైనేజ్, అన్ని మౌలిక సదుపాయాలను పరిశీలించి స్థానిక సర్పంచి బుడ్డ స్వర్ణలత భాగ్యరాజును అభినందించారు. చిన్న చిన్న పనులు పూర్తి చేసి త్వరలోనే పాఠశాలను ప్రారంభించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఈ అనిల్ కుమార్, ఈ ఈ టీఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి శ్రీనివాస్ రెడ్డి, డీఈవో రాధాకృష్ణ, గ్రామసర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్, ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, ఇరిగేషన్ డిఈ రాజేందర్ రావు,నోడల్ ఆఫీసర్ రమేష్,ఎంపీఓ సతీష్, హెచ్ఎం ఊర్మిళ, సెక్రెటరీ కృష్ణ, వార్డు సభ్యులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



గ్రామీణ ప్రాంత ప్రజల కోసం కార్పోరేట్ ఆసుపత్రులు చేపడుతున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో ఏఐజి గచ్చిబౌలి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రులు చేపడుతున్న వైద్య శిబిరాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చేసుకోలేని వైద్య పరీక్షలను చేసి వారికి అవసరమైన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచితంగా మందులను ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ శిబిరంలో ఉదరకోశ వ్యాధులతో పాటు ఎండోస్కోప్, అల్ట్రాసౌండ్, ఈసీజీ, రక్త, షుగర్, బీపి, హైట్, వేట్‌లాంటి పరీక్షలను చేయడంతో పాటు ఉచితంగా పదివేల విలువ చేసే మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, రేడియాలజిస్టు డాక్టర్ హర్షిణి, డాక్టర్ విశ్వకర్మ, వినీత్, ఖాజామైనొద్దిన్, ప్రవళిక, ల్యాబ్ టెక్నిషియన్ సాయి, సురేష్, సిబ్బంది సరిత, వరలక్ష్మి, ఏఐజి ఆసుపత్రి ఇంచార్జ్‌లు సుబ్రహ్మణ్యం, రుపేష్, భరత్, రాము, విజయ్, నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, కృష్ణ, సత్యనారాయణ, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలనలో వ్యవసాయ అధికారి

నవతెలంగాణ- కొల్చారం



వడగళ్ల వానకు తీవ్రంగా నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి పరిశీలించారు. శనివారం కొల్చారం మండలంలోని కోనాపూర్, వై మాదాపూర్ గ్రామాల్లోని నష్టపోయిన వరి పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఇప్పటివరకు ప్రాథమిక అంచనా ప్రకారం మండలంలోని వివిధ గ్రామాల్లో 3 వేల ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించిన

పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన శ్రీకాంత్ కుటుంబాన్ని శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి శనివారం పరామర్శించి, తనవంతు సహాయంగా తన స్వంత డబ్బులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ శ్రీకాంత్ ఆకస్మికంగా మరణించడం బాధాకరమని, బాధిత కుటుంబానికి ఎల్లావేళలా అండగా ఉంటామన్నారు . గ్రామంలో ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు తనస్వంత డబ్బులను అందించి, ఆదుకుంటున్న పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డికి గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు. తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిక్షపతి, వెంకటేశం, నాగరాజు, వేణుగోపాల్, నాగరాజు,బాలకృష్ణ, కరుణాకర్ పాల్గొన్నారు.

నవవధువుకు పుస్తె మట్టెల అందజేత

నవ తెలంగాణ-కౌడిపల్లి



దివంగత చిలుముల ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా మండల పరిధిలోని కొరశిత్య తాండకు చెందిన కాట్రోత్ వెంకటేష్ రేణుక చెల్లెలు సుజాత (పుష్ప)కు పుస్తె మట్టెలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ , సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా నిరుపేద కుటుంబాలకు పుస్తే మట్టెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలు ఎవరైనా చనిపోతే వారికి చావు ఖర్చులకోసం నగదు అందించామన్నారు పెళ్లిళ్లకు బియ్యం నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ట్రస్ట్ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. మండలంలోని గ్రామంలో అయినా పేద ప్రజలకు అవసరం నిమిత్తం కుటుంబాలను తమ వంతు సహాయంగా ట్రస్టు ద్వారా ఆదుకోవడమే తమ ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రం శ్రీనివాస్ గౌడ్ వార్డ్ మెంబర్ తిరుమలేష్ ఎస్ఎంసి చైర్మన్ జగన్ బిక్షపతి షేక్ హుస్సేన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యానికి నష్ట పరిహారం ఇవ్వాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన సీపీఎం నాయకురాలు బాలమణి

నవ తెలంగాణ- నిజాంపేట



తడిచిన ధాన్యానికి నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం నాయకురాలు బాలమణి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలం రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ వారం రోజుల క్రితం వరి కోసి వడ్లను రైతు మార్కెట్లో పోయడం జరిగిందన్నారు. నాలుగు రోజుల నుంచి వర్షాలు బాగా పడడంతో వడ్లు తడిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కూడా నిజాంపేట టౌన్‌లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయక పోవడం వల్లనే వడ్లు తడవడం జరిగిందన్నారు. మార్కెట్లకు వడ్లు వచ్చిన వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తే రైతులు నష్టపోయే వాళ్ళు కాదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే రైతులు నష్టపోయారన్నారు. కొనుగోలు కేంద్రం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్లు బాగాలేవు అన్న పేరుతోనే మూడు కిలోలు తరుగు తీసుకుని తూకాన్ని పెడతారన్నారు. ఈసారి రైతులు చాలా నష్టపోయారు కాబట్టి తరుగు తీసుకోకుండా తూకం పెట్టాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామస్వామి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఎల్లం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, బాలయ్య కొమురయ్య గరిగంటి ఎల్లం బాగయ్య ఇస్తారు రాములు రమేషు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దుతా

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్



జర్నలిస్టుల సంక్షేమాభివృద్దే ధ్యేయంగా ఏర్పాటు చేస్తున్న ప్రెస్‌క్లబ్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దుతామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న ప్రెస్ క్లబ్ భవన నిర్మాణపు పనులకు రూ. 15 లక్షలు మంజూరైన నేపథ్యంలో కలెక్టర్ రాజర్షిషా తో కలిసి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌ల అధ్వర్యంలో శనివారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంగా ఏర్పాటైన తరుణంలో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో గతంలో రూ. 20 లక్షలను కేటాయించడం జరిగిందన్నారు. ఆ నిధులతో స్లాబ్ వరకు పనులు జరిగాయని, మిగితా పనులను పూర్తి చేసేందుకు అవసరమైన రూ. 15 లక్షలను మంత్రి హరీశ్‌రావు సహకారంతో మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే అదనపు నిధులు కేటాయించిన మంత్రి హరీశ్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ కు అవసరమైన మరిన్ని నిధులను కేటాయించి అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించడం జరిగిందని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం పనులను సైతం త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. మెదక్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి నిధులు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. జర్నలిస్టులు సమావేశాలు పెట్టుకునేందుకు తప్పకుండా భవనం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రెస్ క్లబ్ నిర్వహణకు షటర్స్ ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామం అని తెలిపారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇవ్వడం జరిగిందని, మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బట్టి జగపతి, ఎంపిపి యమునజయరామ్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాగి అశోక్, గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ, దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ చారి, కోశాధికారి సంగమేశ్వర్, సలహాదారులు బివికె రాజు, వికాస్, గోపాల్ గౌడ్, రాజశేఖర్, సురేందర్ రెడ్డి, జర్నలిస్టులు లక్ష్మన్, సిద్దు, సందీప్, రాజాగౌడ్, రామకృష్ణ, రియాజ్, యూసుఫ్, హఫీజ్, హమేద్, ఫారుక్, సర్దార్ లక్ష్మీనారాయణ, రహమత్ అలీ, పరుశురాం, కుమార్ గౌడ్, ప్రకాష్, నాగరాజు, గిరి, శ్రీకాంత్, శ్రీనివాస్, కార్తిక్, రఘు, అంజి, వంశీ, ఆంజనేయులు, సాయిలు, కృష్ణమూర్తి ఉన్నారు.

నర్సరీ మొక్కలకు షెల్టర్‌ను ఏర్పాటు చేసిన ఎంపీఎల్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)





గ్రామీణ నర్సరీ మొక్కల సంరక్షణ కోసం స్థానిక ఎంపీఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో మూడు లక్షల ముప్పై వేల వ్యయంతో షెడ్డును ఏర్పాటు చేశారు. మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయితీ కాళ్ళాకల్‌లోని గ్రామీణ నర్సరీని ఏర్పాటు చేసింది. గ్రామీణ నర్సరీలో 10,500 వరకు వివిధ రకాల పండ్లు, పూల మొక్కలను గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కాగా వేసవి కాలం కావడంతో ఎండలకు మొక్కలకు రక్షణ లేకుండా ఉండడంతో గ్రామ పంచాయితీ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, కార్యదర్శి శంకర్‌లు స్థానిక మహాలక్ష్మి ప్రొఫైల్ లిమిటెడ్ (ఎంపీఎల్) సీఎస్ఆర్ నిధులతో షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే రూ.3.30 లక్షలను ఎంపీఎల్ పరిశ్రమ చైర్మన్ రాంనిరంజన్ అగర్వాల్ వెంటనే విడుదల చేసి అందజేశారు. దాంతో నర్సరీకి పూర్తి స్థాయిలో షెడ్డుతో పాటు నర్సరీ రక్షణ కోసం గేటును, అలాగే నర్సరీ బోర్డును ఏర్పాటు చేశారు. నర్సరీ రక్షణ కోసం షెల్టర్‌ను ఏర్పాటు చేసిన ఎంపీఎల్ యాజమాన్యాన్ని సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ అభినందించారు. అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్టు వివిధ రకాల అరుదైన మొక్కలను కూడా పెంచుతున్నట్టు నర్సరీలో పెంచుతున్న ఒక్క మొక్క కూడా ఎండిపోకుండా ఉండే విధంగా ప్రతి రోజు నీటిని పోసి రక్షణ చర్యలను తీసుకుంటున్నట్టు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి కూడా ఎంపీఎల్ పరిశ్రమ సీఎస్ఆర్ నిధుల నుండి నిధులను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎల్ పరిశ్రమ జీఎం అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 9న జరిగే బ్రహ్మణుల గర్జన విజయవంతం చేయాలి

టీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్ శర్మ

నవతెలంగాణ- చేగుంట



తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో జూన్ 9 ఆదివారం రోజున హైదరాబాదులో నిర్వహించనున్న బ్రహ్మణుల గర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాకుల శ్రీనివాస్ శర్మ కోరారు. ఈ బ్రహ్మణుల గర్జనకు తెలంగాణలోని 33 జిల్లాల బ్రాహ్మణ బంధువులు శాఖ బేధం లేకుండా అందరూ హాజరై బ్రహ్మ గర్జన విజయవంతం చేయాలనీ, 33 జిల్లాలలో రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు డివిజన్ బాధ్యులు ,మండలాల బాధ్యులు, అందరు కూడా ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రతి జిల్లాలో బ్రహ్మ గర్జన కమిటీలు వేసుకోవాలన్నారు. అట్టి కమిటీలు అన్ని గ్రామాలలో పర్యటించి బ్రాహ్మణులంతా ఏకతాటిపై ఉండాలని శ్రీనివాస్ శర్మ తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



నవతెలంగాణ-చేగుంట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఐకేపీ, పిఎసిఎస్ ద్వారా వరి ధాన్యం కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేశారని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండలం అనంతసాగర్ గ్రామం పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను దళారులను నమ్మి మోసపోకుండా, కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాములు, ఉప సర్పంచ్ పద్మారావు, డైరెక్టర్లు సత్యం, వార్డు సభ్యులు శ్రీరామ్, మైసయ్య, దాసు, బి ఆర్ఎస్ నాయకులు భువనగిరి నరసింహులు, రాజయ్య, బిక్షపతి, శంకరయ్య, మధు, దుర్గయ్య, భాస్కర్, మల్లయ్య, రైతులు, పాల్గొన్నారు.



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామంలో శనివారం ఐకెపి వారిఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, గ్రామసర్పంచ్ లక్ష్మీ నరసవ్వలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన నాటి నుంచి రైతులకు సంక్షేమానికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లేశం, ఏపీఎం వెంకటస్వామి, ఏఈఓ కావేరి,సీసీ లక్ష్మి, స్వప్న, బీఆర్ఎస్ నాయకులు సుధా మల్లేశం,దేశెట్టి లింగం,శివ, సతీష్, స్వామి, సురా రాములు,తాడెం శ్రీకాంత్, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మెదక్ రూరల్ : షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రవేశం కల్పించేందుకుగాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా నూతన పాఠశాలలు ఏర్పాటు చేయబోయే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తునామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ణయించిన ఫీజులకనుగుణంగా విద్యార్థులకు ప్రవేశం కల్పించి విద్య కొనసాగించే ఆసక్తి గల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మే 5లోగా కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యాసంస్థలు ప్రభుత్వ గుర్తింపు పొంది, విశాలమైన తరగతి గదులు, మంచినీరు, ఆట స్థలం, శౌచాలయం , గ్రంథాలయం, తదితర కనీస మౌలిక సౌకర్యాలు కలిగి ఉండాలని అన్నారు. అంతేగాక బోధనలో అనుభవం గల సిబ్బంది ఉండాలని, గత ఐదు సంవత్సరాల నుంచి 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న పాఠశాలలను ఎంపిక కమిటీ ద్వారా నిర్ణయించి సిఫారసు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-నర్సాపూర్

శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నర్సాపూర్ పట్టణ సమీపంలో గల అల్లూరి గిరిజన కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య మాట్లాడుతూ 35 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 30 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని వెల్లడించారు. ఇందులో ఐదుగురు విద్యార్థులు 80% పైగా పది మంది విద్యార్థులు 70% పైగా ఉత్తీర్ణత పొందారన్నారు. ఇప్పటికే 10 మంది విద్యార్థులు ఎన్ ఐ టి ,ఐఐటి లో సీట్లను పొందే అవకాశం కలిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రీజినల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య అధ్యాపకులు వెంకటయ్య, సురేంద్ర, విద్యార్థులను అభినందించారు. గత సంవత్సరం ఫలితాల కంటే మెరుగైన ఫలితాలు సాధించారని వారు తెలిపారు.

అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-టేక్మాల్

అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలో తెల్లవారుజామున ఐదు గంటలకు సర్కిల్ పరిధిలోని, రేగోడు, అల్లాదుర్గం ,పెద్ద శంకరంపేట్, టేక్మాల్, స్టేషన్ పరిధిలోని సిబ్బందితో (కార్డెన్ సర్చ్) చేపట్టారు. ఇన్సూరెన్స్, రోడ్ టాక్సీలను, క్లియర్‌గా ఉంచుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ఛాలన్లను వెంటనే చెల్లించాలని చెప్పారు. పెండింగ్ లో ఉన్న చాలాన్లను అప్పటికప్పుడే క్లియర్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మద్యం అతిగా సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోచ యాదయ్య, రేగోడు ఎస్ఐ సత్యనారాయణ, అల్లాదుర్గ్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి. శంకరంపేట ఇన్చార్జి ఎస్ఐ సునీత, సిబ్బంది పెంటప్ప, దయానంద్ ఆటో డ్రైవర్లు గ్రామస్తులు ఉన్నారు

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని దళితవాడలో శనివారం గ్రామ ప్రజలకు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్‌లను పోగొట్టుకున్నట్లయితే ఐఎంఐ ఫోన్ నెంబర్ గాని ఇచ్చినట్లయితే ఫోను దొరుకుతుందన్నారు. మైనర్ బాలురకు బైకులు సైకిల్ మోటార్లు ఇవ్వకూడదన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదన్నారు. చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు తెలియజేశారు. యువకులు ఐపిఎల్ బెట్టింగ్‌లకు పాల్పడకూడదని తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోకూడదన్నారు. బైకులు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తమ తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగల్చకూడదన్నారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయిబాబా, వేణుగోపాల్, నవీన్, ఉప సర్పంచ్ బాబు, లక్ష్మీ నరసింహులు, బండారి ఎల్లయ్య, బండారి రాములు, చంద్రయ్య, రామవ్వ, రాజవ్వ, విజయ, శ్రావణి, లావణ్య , లక్ష్మీనరసింలు , కవిత తదితరులు పాల్గొన్నారు.

పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నర్సాపూర్ మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అధ్యక్షతన చేపట్టారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులో కోటి 12 లక్షల 50 వేలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా హరితహారంలో మొక్కలు నాటేందుకు అటవిశాఖ ద్వారా మొక్కలు సరఫరా చేసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నహిముద్దీన్, ఎఫ్ఆర్‌వో అంబర్ సింగ్, ఆర్టీసీ ఏడీఈ జోగయ్య, మిషన్ భగీరథ ఏ ఈ ఈ లక్ష్మీ ప్రసాద్, రాజ్ కుమార్, కౌన్సిలర్లు అశోక్ గౌడ్, బుచ్చేష్ యాదవ్, రామ్ చందర్, లతా రమేష్ యాదవ్ ఉన్నారు.

నిజాంపేటలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో శనివారం డిప్యూటీ తహసిల్దార్ గంగా ప్రసాద్, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా అంటరానితనం కుల వివక్ష హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయాల ప్రవేశంలో ఆటంకాలు వంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలో పౌరులకు ఏవైనా వివక్ష లాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులకు తెలియజేస్తూ చట్టపరమైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బాబు, కార్యదర్శి నర్సింలు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వేణు గోపాల్, సాయిబాబా, నవీన్, బన్సీలాల్, గ్రామస్తులు లక్ష్మీ నర్సింలు, ఎర్ర ఎల్లయ్య, బండారి ఎల్లం, కారోబార్ కొండల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల మంజూరుకై వినతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రావుల శ్రీదర్ రెడ్డి కలిసి జూనియర్ కళాశాల మంజూరు చేయాలని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను శనివారం కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా సంక్షేమ అభివృద్ధి కమిటీ చైర్మన్ రావుల శ్రీదర్ రెడ్డి నూతనంగా ఏర్పాటైన హవేలీ ఘనపూర్ మండలానికి జూనియర్ కళాశాల మంజూరు విషయంలో సానుకూలంగా స్పందించి మంజూరు కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఎంపీపీ వారి పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మండల కేంద్రం లో కళాశాల ఏర్పాటుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్య విషయంలో మంచి జరుగుతుందన్నారు. అనంతరం వారికి శాలువాతో సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఎంపీపీ వెంట స్థానిక సర్పంచులు నోముల సవిత శ్రీకాంత్, దేవగౌడ్, యామిరెడ్డి, లక్ష్మి నారాయణ, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వినోద్, శీను నాయక్, శ్రీనివాస్, సిద్ధి రెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్మికుని కుటుంబానికి అండగా యూనియన్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు అండగా తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అండగా ఉంటుందని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి గుడాల రవీంద్రప్రసాద్ పేర్కొన్నారు. గత నెల క్రితం అనంతసాగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆర్టిజన్ కార్మికుడు మహేష్ మృతి చెందాడు. కాగా తూప్రాన్ డివిజన్ ఆర్టిజన్ కార్మికులందరూ కలిసి రూ.25 వేలను సమకూర్చి మహేష్ కుటుంబానికి అందజేశారు. అలాగే ఉద్యోగం ఆయన భార్యకు వచ్చే విధంగా కృషి చేస్తామని, అలాగే వారికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ సెక్రటరి స్వామి, జిల్లా జాయింట్ సెక్రటరీలు రాజునాయక్, శ్రీశైలం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదకు సీఎంఆర్ఎఫ్ ఒక అండగా ఉండడమే కాకుండా ఒక వరంలాంటిదని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని గౌతోజిగూడ గ్రామానికి చెందిన కర్రె యాదయ్యకు మంజూరైన రూ.13 వేలు, అగ్రహారం గ్రామానికి చెందిన గంట సంధ్యకు మంజూరైన రూ.55 వేల చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రులను అప్ గ్రేడ్ చేసి మంచి వైద్య సేవలను అందజేస్తున్నట్టు తెలిపారు. కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దని సీఎంఆర్ఎఫ్ ద్వార దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తూ ఆదుకుంటున్నట్టు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లిన వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం సర్పంచ్ రేణుకా అంజనేయులు, ఉపసర్పంచ్ అంజనేయులు, నాయకులు అంజన్న, గౌతోజిగూడ ఉపసర్పంచ్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, కర్రె ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల పోరం అధ్యక్షునికి వివోల వినతి



నవతెలంగాణ- నిజాంపేట : మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడికి మండల వివోల సంఘం శనివారం వినితి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామాలలో వివోలుగా పనిచేస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నామని, అటువంటి తమకు కనీస వేతనాలు లేకుండా ప్రభుత్వం వెట్టిచాకిరిగా పనిచేయుచుకుంటుందని ఆరోపించారు. ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని వారు కోరారు. ఈ విషయం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాకు మద్దతు తెలిపాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు లలిత ,సెక్రటరీ రేణుక , కోశాధికారి సునీత, సి ఎ పద్మ, రజిత , శ్యామల తదితరులు పాల్గొన్నారు



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట: మెట్టు సబ్ స్టేషన్ వద్ద బుచక్క మహేందర్ ప్రమా దవశాత్తు కరెంట్ షాక్ కి గురై మృతి చెందడం బాధాకరమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశా రు. శుక్రవారం రాత్రి బండారుపల్లి లో పార్థివ దేహా న్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గత 25 రోజులుగా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరా డి ఓడిన మహేందర్ మృతి చెందడం బాధాకరం అన్నారు.ఆయన వెంట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు యెన్నం భూపాల్ రెడ్డి,నాయకులు బుస నిరంజన్ రెడ్డి, యాదగిరి,అశోక్ బాబు,ప్రభాకర్ రెడ్డి,నర్సింహ రెడ్డి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితునికి అప్పగింత



నవతెలంగాణ దుబ్బాక రూరల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ ద్వారా కనుక్కొని, బాధితునికి పోలీసులు తిరిగి అప్పగించిన ఘటన దుబ్బాక పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై బత్తుల మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉషి నవీన్ అనే వ్యక్తి తన ఒప్పో మొబైల్ ఫోనును వారం క్రితం పోగొట్టుకున్నాడు.ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో మూడు రోజుల క్రితం ఫోన్ ఐఎంఈఐ నంబర్ ఎంటర్ చేసి బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి దుబ్బాక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మహేందర్, ఏఎస్ఐ వహీద్ పాషా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి తొందరగా పొందుతారని ఎస్సై తెలిపారు.

అన్ని వర్గాలకు కేసీఆర్ పెద్దపీట

నవ తెలంగాణ- గజ్వేల్



అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం సీఎం మినీ క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అన్ని సామాజిక వర్గాల పక్క భవనాలకు స్థలాలు కేటాయించినట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా లింగాయత్ సంఘం, నాయిని బ్రాహ్మణ, ఫోటోగ్రాఫర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, వెల్డింగ్ అసోసియేషన్, ఆటో వర్కర్స్ యూనియన్, ఎలక్ట్రీషన్ అసోసియేషన్, డీసీఎం డ్రైవర్స్ యూనియన్, ఎల్ ఎం వి డ్రైవర్స్ యూనియన్, మేస్త్రి సెంట్రింగ్ యూనియన్, మార్వాడి సంఘం తదితరులకు పక్కా భవనాల కోసం స్థలం కేటయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన చెప్పారు. త్వరలోనే నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో స్థలాలు కేటాయించినట్లు చెప్పారు.

పెద్దమ్మ కల్యాణోత్సవంలో పాల్గొన్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్



నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పురపాలక కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ పెద్దిరాజు కల్యాణ మహోత్సవానికి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్యాతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డిలకు గజమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాడబోయిన రాజు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ముస్త్యాల గ్రామానికి చెందిన బంగారి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడతల అమరేందర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించి రూ.5 వేలు అలాగే సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని శనివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేరీండ్ల శ్రీనివాస్, సాతెల్లి సుధాకర్ పాల్గొన్నారు.

పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవంలో మెదక్ ఎంపీ

నవతెలంగాణ దుబ్బాక రూరల్

పెద్దమ్మ తల్లి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం అక్బర్ పేట - భూంపల్లి మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్స వానికి మెదక్ ఎంపీ ,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ ఎంపీ ,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ లను ముదిరాజ్ సంఘం సభ్యులు వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బక్కీ వెంకటయ్య,పీఏసీఎస్ చైర్మెన్ షేర్ల కైలాసం , చౌదర్పల్లి గ్రామ ముదిరాజులు ఉన్నారు

అన్ని ధర్మాల సారం ఒక్కటే

నవ తెలంగాణ-సిద్దిపేట

సమాజంలో ఉన్న అన్నీ ధర్మాల సారం ఒక్కటే నని బ్రహ్మశ్రీ ఉమాపతి రామేశ్వర శర్మ, జమయితే ఇస్లామీ హింద్ ఆంధ్రప్రదేశ్ మీడియా ఇంచార్జి, ఇమ్రాన్ షరీఫ్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని జమాయితే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో పట్టణంలోని సిటిజెన్ క్లబ్‌లో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులు అందరూ సమానమేనన్నారు. ఎవరి ఇష్టం ఉన్నవారు వారి మతాలను ఆచరించవచని తెలిపారు. అన్ని గ్రంధాలు బోధించే మార్గం ఒక్కటెనని, ప్రయోజనాలు, ఫలితాలు, మాత్రమే వేరని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని, భవిష్యత్తు లో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సభకు విచ్చేసిన వారికి ఖురాన్ గ్రంధాలను అందజేశారు. సీఎస్ ఐ చర్చి పాస్టర్ ఆంటోనీ, మీర్ జాఫరుల్లాహ్ ఖాన్, ఆజాం అలీ, ఖ్వామ్మద్దీన్, వెంకట నర్సింహ చారి, మురళీధర్, కుద్దూస్ పాల్గొన్నారు.

గోపాలకృష్ణ స్వామి ఆలయంలో చండీ హెూమం

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో కృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం అష్టోత్తర శత కలషములచే అభిషేకం,చండీ హెూమం, కుంకుమార్చన, బిల్వ పుష్పార్చన చేసారు. ఆదివారం శ్రీ గోపాల కృష్ణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపారు. ఆదిబాల కృష్ణ, ఇమ్మడి కిషన్, శ్రీశైలం, ఐతే వీరేశం,బుద్ధ రమేష్, ఆది శివరాములు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయంలో హెూమం

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట లోని మూడవ వార్డులో శనివారం శ్రీ మహా ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన హెూమ కార్యక్రమాలను నిర్వహించారు. జన మంచి సీతారామ శర్మ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తి శ్రద్దలతో హెూమాన్ని నిర్వహించారు. అనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు వార్డు సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సహకారమేదీ?

సమ్మెను విరమించాలని పంచాయతీ కార్యదర్శులపై అధికారుల ఒత్తిడి?

నవ తెలంగాణ - సిద్దిపేట



పల్లెల అభివృద్ధే ధ్యేయంగా.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పల్లె ప్రగతి' కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గనిర్దేశకత్వంలో 5 విడతలుగా విజయవంతంగా నిర్వహించి, పల్లెల రూపురేఖలు మార్చుటలో భాగస్వాములైన జిల్లా జూనియర్ మరియు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం నుంచి సహకారమేదీ? అంటూ సమ్మెకు దిగారు. ప్రభుత్వం తీసుకున్న ప్రతి కార్యక్రమము, ప్రజా సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన ప్రతి పథకమును విజయవంతం చేయుటలో ప్రభుత్వ మార్గనిర్దేశకత్వంలో ప్రతి పంచాయతీ కార్యదర్శిలు గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజా ప్రతినిధులు లతో కలిసి నిర్విరామంగా కృషి చేశారు. దేశస్థాయిలో గ్రామపంచాయతీలకు అవార్డులు రావడంలో వీరి పాత్ర కూడా కీలకమే. వారిని మాత్రం ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకపోవడంతో వారు సమ్మెను చేపట్టారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శి, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనీ కోరుతూ సమ్మెకు దిగారు.

ప్రతి పనిలో వీరే..

ప్రభుత్వం చేపట్టిన పల్లెల అభివృద్ధిలోని ప్రతి పనిలో పంచాయతీ కార్యదర్శులు కీలక భూమి గా వ్యవహరిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ... హౌస్ టాక్స్ కలెక్షన్, శానిటేషన్, వాటర్ మెయింటైనెన్స్, స్ట్రీట్ లైట్స్ మెయింటైనెన్స్, గ్రామ సభలు నిర్వహణ, పంచాయతీ సమావేశాలు, సర్టిఫికెట్ ఇష్యూ (డెత్, బర్త్, మ్యారేజ్.. పాటు ధ్రువీకరణ పత్రాలు), రికార్డ్స్ మెయింటైనెన్స్, ప్లాంటేషన్, వాటరింగ్, ఉపాధి హామీ వర్క్స్, నర్సరీ మెయింటెనెన్స్, క్రీడా ప్రాంగణం ఏర్పాట్లు, పల్లె ప్రకృతి వనం మెయింటైనేన్స్. స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ మెయింటనెన్స్, తడి చెత్త-పొడి చెత్త ద్వారా కంపోస్ట్ ప్రిపరేషన్ చేపించడం, గ్రామం లో సమస్యలు...తీర్చడం, పెన్షన్ ఇవ్వడం, చెక్స్ ఇష్యూ, మండల , జిల్లా స్థాయి మీటింగ్స్ అటెండ్ అవ్వడం, ఆడిట్ వర్క్స్, పర్మిషన్స్, ఆన్లైన్ వర్క్స్, ఇతర జీపీ వర్క్స్, కంటివెలుగు కార్యక్రమం, గిరి వికాస్ లాంటి ఎన్నో పథకాలకు డాకుమెంట్స్ కలెక్షన్, స్వచ్ సర్వేక్షన్, పోడు భూముల సర్వే, బతుకమ్మ చీరల పంపిణీ, ఐకేపీ వాళ్ళ పనులు, వ్యాధులపై అవగాహన- క్యాంప్ ల ఏర్పాట్లు, డ్రై డే నిర్వహణ, టీచ్ వన్ ఈచ్ వన్, డ్రాప్ అవుట్ సర్వే, ఎన్నికల విధులు చేస్తున్నారు. పరీక్ష రాసి ప్రభుత్వం ద్వారా నియామకమైన తమకు రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరడం న్యాయమైన కోరికనే అని ప్రజలు అంటున్నారు.

పనిలో చేరండి

పల్లెల అభివృద్ధిలో, ప్రభుత్వ పథకాల అమలులో జూనియర్ గ్రామపంచాయతీ, అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు భాగస్వాములు అవుతున్నారు. కానీ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తప్పనిసరి పరిస్థితిలో సమ్మె చేస్తుంటే, అధికారులు సమ్మె చేసిన వారికి ఫోన్ చేసి విధులలో చేరాలని ఆదేశిస్తున్నట్లు సమాచారం. యూనియన్ నాయకులకు ఫోన్లు చేసి సమ్మె చేస్తున్న వారిని విరమించాలని సూచిస్తున్నట్లు తెలుస్తుంది. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వారికి ప్రభుత్వం అండగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

నవ తెలంగాణ కొండపాక



'ప్రపంచ కార్మిక దినోత్సవం ఫలితంగా రోజుకు ఎనిమిది గంటల పని చేయాలి. మిగతా గంటలు తమ కుటుంబం కోసం మానసిక సుఖశాంతుల కోసం గడపాలి. 137 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో కార్మికులు యజమానులకు వ్యతిరేకంగా, బానిసత్వానికి వ్యతిరేకంగా 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటమే మేడే పోరాటం. ఈ పోరాటంలో నేలకొరిగిన వేలాదిమంది రక్త తర్పణమే రక్తంలో తడిచిన జెండానే ఎర్ర జెండా. కార్మికులంతా ఆ పోరాటంలో అమరులైన కార్మికుల స్ఫూర్తిని స్మరించుకుంటూ జరిపే ఉత్సవమే మేడే ఉత్సవం. ఈ మేడే కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన వాడవాడలలో కార్మికులంతా ఐక్యతతో జరుపుకునే ఉత్సవమే మేడే దినోత్సవం. సోమవారం జరిగే ఈ మేడే కార్యక్రమాలను జయప్రదం చేయాలి' అని సీపీఐ(ఎం) కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ ప్రజా సంఘాల కార్యాలయం రవీంద్ర నగర్ వద్ద మాట్లాడుతూ నేడు ప్రైవేటీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు విధానాన్ని అమలు చేస్తూ నాడు సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ నేడు కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికులను వెట్టి చాకిరికి గురి చేస్తున్నారని అన్నారు.నాడు సాధించుకున్న హక్కులన్నింటినీ కేంద్ర ప్రభుత్వం హరించుతున్నదని, ఈ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్పొరేటీకరను, ప్రైవేటీకరణను, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలకు కార్మిక లోకం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.మేడే ఉత్సవాలను వాడ వాడనా గ్రామ గ్రామాన కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కె కనకయ్య సిఐటియు ఉమ్మడి మండల నాయకులు మీసా ఐలయ్య బిక్షపతి నర్సింలు అంజనేయులు హమాలీ సంఘం మండల అధ్యక్షుడు కనకయ్య నాయకులు యాదయ్య రాములు ఐలయ్య లింగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ: ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను వాడవాడలా,గ్రామ గ్రామాన నిర్వహించాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో శనివారం సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రామిక ప్రజానీకానికి, కార్మికులకు హక్కులు సాధించబడిన రోజు మేడే అని మేడే అన్నారు. పోరాట స్ఫూర్తి వల్లనే కార్మిక వర్గానికి ప్రజలకు అనేక హక్కులు కల్పించబడ్డాయని, రోజుకు ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాల అమలు కనీస సౌకర్యాలు మేడే పోరాటం వల్లనే సాధించబడ్డాయన్నారు. పోరాట ఫలితంగానే కార్మిక వర్గానికి అనేక చట్టాలు రూపొందించబడ్డాయన్నారు. మే ఒకటవ తేదీన అమెరికాలోని చికాగో నగరంలో పెట్టుబడిదారులు కార్మిక వర్గాన్ని దోచుకుంటుంటే మొత్తం కార్మిక వర్గం ప్రజలు ఐక్యంగా పోరాడారని ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని పిలుపునిచ్చారన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యమై తమ హక్కుల సాధన కోసం ఉద్యమించి విజయం సాధించారని తెలిపారు. ఈ పోరాట స్ఫూర్తితో నేడు పాలకులు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 137వ మే డే ను గ్రామ గ్రామాన కార్మికులు రైతులు కూలీలు ఐక్యంగా నిర్వహించాలని అన్నారు. ఆనాడు 1886 వ సంవత్సరంలో కార్మిక వర్గం తమ హక్కులను త్యాగాలు చేసి సాధించుకున్నారనీ ఆ హక్కులను నేటి పాలకులు కాలరాస్తూ కార్మికుల ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగాన్ని,దేశ సంపదను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో మతోన్మాద శక్తులు కార్మిక వర్గ ఐక్యతను దెబ్బ తీసే విధంగా కులాలు, మతాలు పేరుతో విచ్ఛిన్నం చేస్తున్నారని అన్నారు. ప్రజలపై భారాలు వేసి కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చి పెట్టుబడి దారుల , కార్పోరేటీకరణ విధానాలను అనుసరిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొండం సంజీవ్, సంపత్, రమేష్, స్వామి, శ్రీను, సురేష్, కమలాకర్ రావు పాల్గొన్నారు.





నవతెలంగాణ- దుబ్బాక: మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ దుబ్బాక పురపాలిక కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ 1886 మే 1న చికాగో నగరంలోని హే మార్కెట్లో లక్షలాది మంది కార్మికులు వీరోచిత పోరాటాలు చేసి 18 గంటల పని విధానం రద్దు చేసి 8గంటల పని దినం కొరకు పోరాడుతున్న కార్మిక వర్గంపై అక్కడి ప్రభుత్వం పోలీసులు తమ గుండాలతో విచక్షణారహితంగా కాల్పులు జరిపి అనేక మందిని పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ పోరాటం నుండీ వచ్చిందే ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే నినాదం శ్రామికులను చైతన్యం చేసిందన్నారు. "మే"డే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం, కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు,కార్మికుల తమ సమస్యల పరిష్కారం కోసం వేతనాలు,కూలీ పెరుగుదల కోసం సాధించుకున్న హక్కులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మన దేశంలో కూడా కార్మిక వర్గానికి అనేక హక్కులు కల్పించబడ్డాయని కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ,కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ల అనుకూల నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు.8 గంటల పని విధానం స్థానంలో 12 గంటలకు పెంచుతూ చట్టాన్ని తెచ్చారని విమర్శించారు. దేశంలో శ్రామిక ప్రజానీకం పైన భారాలు వేస్తూ కార్పొరేట్ ధనవంతులకు రాయితీలు కల్పిస్తూ దేశ సంపదను కార్పొరేట్ ధనవంతులకు నేటి పాలకులు దోచిపెడుతున్నారని విమర్శించారు.ఈ నేపథ్యంలో కార్మిక వర్గం తమ హక్కుల పరిరక్షణ కొరకు, దేశ రక్షణ కొరకు పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ మేడే సందర్భంగా మే ఒకటో తారీకు నుండి ఏడవ తారీఖు వరకు దుబ్బాక మండల కేంద్రంలో మేడే వారిత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మేడే వారోత్సవాల్లో ఈ ప్రాంతంలో ఉన్న కార్మిక వర్గం,రైతులు, వ్యవసాయ కార్మికులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు మెరుగు రాజు, మల్లేశం, జగదీష్ హమాలీ కార్మికులు భాబు, అంజిరెడ్డి, సంజీవ్, మైపాల్, వెంకటేష్ తదితులు పాల్గొన్నారు.

'చేయి'జారిపోతున్నారు

- అసంతృప్తిలో మండలంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు
- పలువురు పార్టీని వీడేందుకు సిద్ధువుతున్న వైనం

నవతెలంగాణ-బెజ్జంకి

సీఎం కేసీఆర్ నిర్విరామ ఉద్యమ పోరాట పటిమను సాకారం చేయాలి. యువత ఆత్మహత్యలకు చరమగీతం పడాలనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందనేది తెలిసిందే. తెలంగాణను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని పలువురి నాయకుల ఒంటెత్తుపోకడ, స్వార్థ ప్రయోజనాల వల్ల రాష్ట్రంలో నేడు గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ తరుణంలో టీపీసీసీ రాష్ట్రాధ్యక్షుడు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క సమయ స్ఫూర్తిగా వ్యవహరిస్తూ పాదయాత్రలతో ప్రజలను చైతన్యం చేసి పార్టీకి పునర్ వైభవాన్ని తీసుకువచ్చి అధికారంలోకి తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తున్నా జిల్లా, నియోజవర్గ నాయకుల తీరువల్ల మండల, గ్రామ స్థాయిల్లోని పలువురు నాయకులు, కార్యకర్తలు 'చేయి'జారిపోతున్నారు. అయిన అవేవి పట్టనట్టు కార్యకర్తల మనోభావాలను కించపరిచేల నాయకులు వ్యవహరించడం విస్మయానికి గురిచేస్తోందని నాయకుల వ్యవహర శైలివల్లే కాంగ్రెస్ పార్టీ నేడు గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటు ఎదురీదుతుందని పలువురు కాంగ్రెస్ శ్రేణులు వాపోతున్నారు.ఇప్పటికైన రాష్ట్ర అధిష్టానం లోపమెక్కడో గుర్తించి మానకొండూర్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని..లేని పక్షంలో రానున్న రోజుల్లో పార్టీ మనుగడకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదముందని పలువురు కాంగ్రెస్ శ్రేణులు సూచిస్తున్నారు.

అసంతృప్తితో పార్టీని వీడనున్న మరికొందరు?

నియోజవర్గ నాయకులు కార్యకర్తల మనోభావాలను కించపరిచేల వ్యవహరిస్తూ కనీస ప్రాధాన్యత ఇవ్వడంలేదనే అసంతృప్తే మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలకు ప్రధాన కారణమని పలువురు అసహనం వ్యక్తం చేశారు.నియోజవర్గ నాయకుల తీరు మారకపోతే మున్ముందు మరికొందరు శ్రేణులు కాంగ్రెస్ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నట్టు వినికిడి.

డబ్బున్నోళ్లకు అందలం



పార్టీ బలోపేతానికి అహర్నిశలు పని చేసేటోళ్లకు మంగళం పాడుతూ..వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వినియోగించుకుంటూ పని చేయని డబ్బున్నోళ్లకు మానకొండూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందలమెక్కిస్తున్నారు. పార్టీకి కార్యకర్తలే ప్రధానమని ఇతర పార్టీలు బావిస్తే కార్యకర్తలను విస్మరించేల మానకొండూర్ నియోజకవర్గ నాయకులు వ్యవహరిస్తున్నారు.ఇదేతంతు కొనసాగితే మున్ముందు పార్టీ మరింత నష్టపోయే ప్రమాదముంది.సత్వరమే నియోజవర్గ నాయకులపై అధిష్టానం దృష్టి సారిస్తే మేలు.

- వద్లూరీ పర్శరాం, రాజీనామా చేసిన నాయకుడు

అక్షరమే ఆయుధం కావాలి

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రజా గాయకులు సాయిచంద్
- ఇంద్రుప్రియాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

నవ తెలంగాణ - దౌల్తాబాద్





అణగారిన వర్గాల పిల్లలకు అక్షరమే ఆయుధం కావాలని, అంబేద్కర్ కలలు కన్న సమసమాజ స్థాపన విద్య విప్లవం తోనే సాధ్యమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రజా గాయకులు సాయిచంద్ అన్నారు. శుక్రవారం రాత్రి దౌల్తాబాద్ మండలం ఇంద్రుప్రియాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్ర చెప్పితే ఒడిచేది కాదని, తన జీవితమంతా అణగారిన వర్గాల కోసం త్యాగం చేసిన గొప్ప మహనీయులు అన్నారు. అవమానాలకు, అసమానతలకు గురై బడి బయట అక్షరాలను నేర్చుకుని భారతదేశ రాజ్యాంగం రాసిన గొప్ప మేధావి అంబేద్కర్ అన్నారు. సబ్బండ కులాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని చదువాలని, ముఖ్యంగా యువత అంబేద్కర్ ను చదివి తన ఆశయ సాధన కోసం పోరాటం చేయాలన్నారు. సభలో అంబేద్కర్ చరిత్ర, పిల్లల త్యాగాల గురించి సాయిచంద్ చెప్పుతూ కన్నీరు పెట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి డా.బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని జాతీయ మాల మహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్ అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు పోవాలని కోరారు. రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర జరుగుతుందని, రాజ్యాంగాన్ని మారిస్తే అంబేద్కర్ వారసుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య, సర్పంచ్ శ్యామల కుమార్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ వీరమ మల్లేశం,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం సత్యనారాయణ, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్, మెదక్ జిల్లా అధ్యక్షులు సామల అశోక్,డీబీఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి,తెలంగాణ మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, దళిత బహుజన సంఘాల నాయకులు లాలు, కృపాకర్,చందా రాజు, అరుణ్, యాదగిరి, రాజేందర్, చంద్రం, మండల అధ్యక్షులు కిషన్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

మే 1 నుంచి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు

- 21 శిక్షణ శిబిరాలలో వివిధ క్రీడలపై తర్ఫీదు
- 14లోపు బాల బాలికలకు అవకాశం

నవ తెలంగాణ - సిద్దిపేట: జిల్లాలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి, వివిధ క్రీడలలో మెలకువలను నేర్పించడానికి, తర్ఫీదును ఇవ్వడానికి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో జిల్లాలో మే ఒకటి నుంచి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం కానున్నాయి. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో మొత్తము 21 వేసవి శిక్షణ శిబిరాలు. (నాన్ రెసిడెన్షియల్) మే 1 నుండి 14 సంవత్సరాల లోపు ఉన్న బాల, బాలికలకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఇవ్వడానికి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి నాగేందర్ సీనియర్, అనుభవం ఉన్న పీఈటి, పిడి, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులను కోరారు. వచ్చిన దరఖాస్తుల నుండి కోచులను అధికారులు ఎన్నుకొని మే ఒకటి నుండి 31 వరకు శిక్షణ ఇవ్వడానికి నియమించారు.

శిక్షణ ఇవ్వనున్న క్రీడలు

వేసవి కాలంలో నెలరోజులపాటు క్రీడాకారులకు అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్బాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ , జూడో, కరాటే, కో కో ,వాలీబాల్, యోగ క్రీడలలో శిక్షణ ఇవ్వనున్నారు. పట్టణాలలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా క్రీడలలో శిక్షణలు ఇవ్వడానికి అధికారులు శిక్షకులను ఏర్పాటు చేశారు.

క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యం

జిల్లాలలోని పట్టణ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి, వివిధ క్రీడలలో నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నాం. క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వివిధ క్రీడాంశాలలో నెలరోజులపాటు శిక్షణ ఇవ్వనున్నాం. వివిధ క్రీడలలో శిక్షణ ఇవ్వడానికి మంచి అనుభవం గల శిక్షకులను నియమించాం. 14 సంవత్సరాల లోపు బాల బాలికలందరికి అవకాశం. క్రీడాకారులు ఈ వేసవికాల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

- నాగేందర్, జిల్లా క్రీడా అధికారి

వివాహ వార్షికోత్సవానికి హాజరైన సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ లోని ఉద్యోగి బోజు మాధవి రాధాకృష్ణకు సిల్వర్ జూబ్లీ 25 వ వివాహ వార్షికోత్సవ వేడుకకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట సీ ఐ టీ యూ జిల్లా అధ్యక్షులు ఎస్ ఎల్లయ్య, ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, సీఐ టీ యూ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎన్. వేణుగోపాల్, నాయకులు డి.బిక్షపతి, పి.చంద్రశేఖర్ రెడ్డి, యస్.రవికుమార్, అల్వాల శేఖర్ రెడ్డి, ఆర్.నర్సింలు, వి.వెంకట్రావు, ఏ. స్వామి, ఏ. శ్రీనివాస్, యస్ కె.సాజిద్, జి.మల్లయ్య, కె. రాజగోపాల్, నవతెలంగాణ గజ్వేల్ రిపోర్టర్ నాయిని యాదగిరి పాల్గొన్నారు.

కేసీఆర్ గజ్వేల్ నుండే పోటీ చేయాలి

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవ తెలంగాణ- గజ్వేల్



ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచే పోటీ చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మాట్లాడుతూ గజ్వేల్ అభివృద్ధిని 50 ఏళ్ల ముందుకు తీసుకెళ్లినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ గజ్వేల్ నుండి పోటీ చేసే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చెందుతుందని అభివృద్ధిలో ఆదర్శంగా ఉందని ఆయన చెప్పారు. సమీకృత కూరగాయల మార్కెట్, ఎడ్యుకేషన్ హబ్బో, సమీకృత భవనం కార్యాలయం, మినిస్టేడియం, గజ్వేల్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు, ఆధునికమైన ఆర్టీసీ బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం, మహతి ఆడిటోరియం, తదితర అభివృద్ధి పనులు గజ్వేల్లో రూపు దిద్దుకున్నట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజల రైలు కలలను ముఖ్యమంత్రి నిజం చేశారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటామని ఆయన అన్నారు. కాంగ్రెస్ టిడిపి పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ గజ్వేల్ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన అన్నారు. 2014 వరకు గజ్వేల్ నియోజకవర్గం గురించి ఎవరికి తెలవదు అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా కోట్లాది రూపాయల జరిగినట్లు ఆయన చెప్పారు. మరొకరు గజ్వేల్ నుండి పోటీ చేస్తే ఇంత అభివృద్ధి జరిగేది కాదని ఆయన అన్నారు. గజ్వేల్ నుండి మరొక్కసారి ముఖ్యమంత్రి పోటీ చేస్తే గజ్వేల్ నియోజకవర్గం రూపురేఖలు మరింత మారుతాయి అని ఆయన చెప్పారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.


నవతెలంగాణ-తొగుట



కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ రాధా కిషన్ తెలిపారు. శనివారం జప్తి లింగారెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలను కంటి వెలుగు శిబిరం కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభమవుతుందని అన్నారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు శిబిరం ప్రారం భం అవుతుందన్నారు. 6 రోజుల పాటు కంటి వెలు గు శిబిరం కొనసాగనుందన్నారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు,గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ సిలివేరి జ్యోతి మల్లారెడ్డి,హెల్త్ అసిస్టెంట్ నక్క రాములు, అంగ న్వాడీ టీచర్ శ్యామల, ఆశా కార్యకర్త పద్మ,వెలుగు మహిళా గ్రూపు సభ్యులు పాల్గొ న్నారు.

రైతులకు కడగండ్లను మిగిల్చిన వడగండ్ల వాన

నవ తెలంగాణ -గజ్వేల్



వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగించే రైతన్నలపై ప్రకృతి, పంచభూతాలు పగ పట్టి తీవ్ర నష్టాలకు గురి చేశాయని శనివారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి, వేణు మాట్లాడుతూ సిద్దిపేట్ జిల్లాలో పంట చేతికి వచ్చే సమయానికి భారీగా కురుస్తున్న వడగళ్ల వర్షానికి రైతన్నలు పండించిన పంట నేల పాలవులయ్యుందన్నారు. ఎకరానికి రూ30 వేల నుంచి రూ.40 వేల పెట్టుబడిగా పెట్టి పంటలు పండించినప్పటికీ సరైన మద్దతు దర లేనప్పటికీ రైతులు అధైర్య పడకుండా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. రాత్రి వర్షం పడకపోతే తెల్లారి కోత కోసి కుప్పేసి పంట చేతికి తీసుకునే సమయంలో భారీ వర్షాలు మాలాంటి చిన్న సన్నకారు రైతులను నిండా ముంచాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామల్లో పర్యటించి పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా నాయకులు మం. మైసయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ మద్దూరు



పంట నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రేబర్తి వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరేళ్ల రాజు గౌడ్ కోరారు. రేపటి గ్రామంలో వడగండ్ల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని నర్సాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో తెలంగాణ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసిఆర్‌ది రైతు ప్రభుత్వం అని అన్నారు. ప్రతీ పంటకు మద్దతు ధర కల్పించి.. రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీటీసీలు రాం సింగ్, బిక్లా నాయక్, సర్పంచ్లు పాపమ్మసాయిలు,గ్రామ పంచాయతీ మెంబర్లు హన్మంతు, యంబరి నర్సింలు,పార్టీ నాయకులు మొల్ల అమీన్, కురుమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్ గొండ,మచ్చెందర్, నారాయణ, పీరన్న, ఈశ్వ్ర నాయక్,మాజీ సర్పంచ్ గంగయ్య, మండల ఏపీఎం టిక్యా నాయక్, సీసీలు, గ్రామ సంఘం ఓబీలు శ్రీశైల తదితరులు పాల్గొన్నారు.

అందోల్‌లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ-జోగిపేట

జిల్లాలో బహుజనులందరిని ఏకం చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందోల్ నియోజకవర్గంలో ఈసారి ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షులు నటరాజ్ అన్నారు. శనివారం అందోల్ అసెంబ్లీ ఇన్చార్జిగా ముప్పారం ప్రకాష్‌కు నియామక పత్రాన్ని అందజేసిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. దొరల పాలన కింద ఉన్న దళితులను, అగ్రవర్ణాల పేదలను కూడగట్టుకొని బీఎస్పీ విజయానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం కోసం కృషి జరుగుతు ందన్నారు. రాష్ట్ర అభివృద్ధి బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యమన్నారు. అందోలు అసెంబ్లీ ఇన్చార్జి ముప్పారం ప్రకాష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు నటరా జుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. రాబోవు రోజుల్లో అందోలు నియో జకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి ధనవ ంతు కృషి చేస్తాన న్నారు. అందోల్ అధ్యక్షులు మోహన్, కన్వీనర్ బుచ్చ య్య ప్రధాన కార్యదర్శి మల్లేశం, జిల్లా నాయకులు కిరణ్, పద్మారావు, కుమార్ గౌడ్, కరుణాకర్, కృష్ణ, రత్నయ్య, సుభాష్, ప్రశాంత్‌పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సీబీఎస్ఈ నియమ నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం రీజినల్ ఆఫీసర్ మీనాజోష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్ మాట్లాడుతూ.. జిల్లాలో సీబీఎ స్ఈ పేరుతో నియమ నిబంధనలు పాటించకుండా చట్ట విరుద్ధంగా నడుస్తున్న జహీరాబాద్ పట్టణంలోని లైజియం, రావుస్ మరియు బీర్యం కూడా, రెయిన్ బో పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూర్చోవడానికి సరైన వసతులు, పార్కింగ్ స్థలాలు, మూత్రశాలలు కూడా పాఠశాలల్లో ఉండట్లేదన్నారు. ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సీబీఎస్ఈ నిబంధనలు పాటించకుండా నడుస్తున్న ఈ పాఠశాలల గుర్తింపు రద్దు చేసి వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకుల సాహితు, సురేష్, మనోజ్ పాల్గొన్నారు.

నేడు మడివాలప్ప విగ్రహా ఆవిష్కరణ

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో నేడు(ఆదివారం) నూత నంగా నిర్మించిన మడివాలప్ప విగ్రహాన్ని ఆవిష్కరించ నున్నట్లు రజక సంఘం గ్రామ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బర్దిపూర్ శ్రీ దత్తగిరి ఆశ్రమ 108 అవధూత గిరి మహారాజ్, రాజయోగపిటము శ్రీ మఠం రాచయ్య స్వామి హాజరు కానున్నారు.

ఫుడ్ పాయిజన్ విద్యార్థులకు పరామర్శ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో ఫుడ్ పాయి జన్‌తో ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న బుదేరా మహిళా గురుకుల డిగ్రీ కాలేజ్ విద్యార్థి ణులను ఎస్ఎఫ్ఐ నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భ ంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ.. ముగ్గురి విద్యార్థు లకు సీరియస్‌గా ఉన్నదని.. అయితే అక్కడి వైద్యులు సరిగా పట్టించుకోక పోవడంతో సూపరింటెండెంట్‌తో మాట్లాడి.. వారికి నాణ్యమైన వైద్యం కోసం స్పెషల్ వార్డ్‌కు షిఫ్ట్ చేయించామన్నారు. ఇంతా ఘోరమైన పరిస్థి తుల్లో విద్యార్థులు ఉన్నప్పటికీ.. ప్రిన్సిపాల్ ఇక్కడ లేకపోవడం దారుణవ న్నారు. ఫుడ్ పాయిజన్ కి కారణమైన ప్రిన్సిపాల్‌నీ, వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పై అధికారులు ఆర్‌సివో, కలెక్టర్ స్పందించి హాస్టల్ సందర్శించి విద్యార్థులకు మంచి భోజనం అందించాలని కోరారు.

13వ రోజుకు వీవోఏల నిరవధిక సమ్మె











నవతెలంగాణ-సంగారెడ్డి

తమ సమస్యల పరిష్కారానికి గత 13 రోజులుగా ఐకేపీ వీవోఏలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. కాగా పలు వురు వారికి సంఘీభావంగా సమ్మెలో పాల్గొం టూ.. సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. సమస్యలు పరిషా ్కరం అయ్యే వరకు తాము సమ్మెను విరమించబోయేది లేదని స్పష్టం చేస్తున్నారు.

సంగారెడ్డిలో ఐకెపి వీవోఏలు శనివారం చేసిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొ ని మాట్లాడారు. 13 రోజుల నుంచి వీవోఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. సంక్షేమ పథకాలు అమలులో కీలక పాత్ర వహిస్తున్న వీవోఏలు పట్ల ఇలా నిర్లక్ష్యం ప్రదర్శించడం దుర్మార్గమ న్నారు. వెంటనే వారిని సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాల న్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. వీవోఏలు అనిత, వీరేశం, కవిత, ఉమా లక్ష్మి సువర్ణ భా గ్యలక్ష్మి కాంతమ్మ యమునా, తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు నియోజక వర్గ కేంద్రంలో వీవోఏలు శనివారం వంటావార్పు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ నిరసనలో సీఐటీయూ జిల్లా ఉపాడక్షులు బి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో గత 15, 20 ఏండ్లుగా డ్వాక్రా గ్రూపులను వారు సమ న్వయం చేస్తున్నారని.. ఇంత సేవ చేస్తున్నా వారిని ఎందుకు సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనా డాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సమ్మె ఉధృతంగా సాగుతున్నదన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికార యంత్రాంగం గుర్తించాలన్నారు. మే 3న జరిగే కలెక్టర్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. అనంతరం పటాన్‌చెరు, అమీన్‌పూర్, జినా ్నరం, గుమ్మడిదల వీవీఏలు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో వీవోఏలు సంతోష, స్రవంతి, మాధవి, నీలవేణి, పద్మ, అనూష, రాధ, కృష్ణవేణి, కల్పన, కవిత, గీత, శాహెన, వీవోఏలు పాల్గొన్నారు.

జోగిపేట : ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మెలో భాగంగా 13వ రోజైన శనివారం ఆకులు తింటూ నిరసన చేపట ్టారు. ఈ నిరసనలో సీఐటీయూ డివిజన్ అధ్యక్షులు విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ.. వీఓఏల సమస ్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మల్లన్న, ఆంజనేయులు, జిల్లా నాయకులు లక్ష్మా రెడ్డి, వీఓఏలు విజయ సునిత స్వప్న లక్ష్మి సువర్ణ సుప్రియ చంద్రిక అనిత రేణుక మానస గోపాల్ అశోక్ లాయక్ అఫ్సర్ ఫహీం హర్ష బాలయ్య పోచయ్య సంజీవ్ వీరమని భాగ య్య వాసవి తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : తమ సమస్యలు వెంటనే పరిష్కరిం చకుంటే సమ్మె మరింత తీవ్రతరం చేస్తామని వీఓఏల మండల అధ్యక్షుడు నాగేందర్ , నాగరాణి హెచ్చరి ంచ ారు. శనివారం చేపట్టిన సమ్మెలో వారు మాట్లాడుత ూ.. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని.. వెంట నే తమను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కాగా వారికి బీజేపీ, సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపి ని రసనలో పాల్గొన్నారు. సంగయ్య, మల్లేష్, ఓంకార్, నర సింహులు, వీఓఏలు శరణప్ప, రజినీకాంత్ ఉన్నారు.

నారాయణఖేడ్ : మండల కేంద్రంలో 13వ రోజు సమ్మెలో భాగంగా వీవోఏలు తమలాకులు తింటూ నిర సన తెలిపారు. వీఓఏలకు సీఐటీయూ ఖేడ్ ఏరియా కన్వీనర్ చిరంజీవి, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖేడ్ అసె ంబ్లీ ఇంచార్జి బాపు మాల్ శెట్టి సంయుక్తంగా సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు, పార్టీ నాయకులు మల్లేష్ ముదిరాజ్, దిరాజ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కల్హేర్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతు లు సద్వినియోగం చేసుకోవాలని.. దళారులను నమ్మి మోస పోవద్దని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సూచించారు. నిజాంపేట మండలంలోని బాచేపల్లిలో ప్రా థమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర ్యంలో, కల్హేర్ మండలంలోని కల్హేర్, కృష్ణాపూర్, మహదే వ్‌పల్లి గ్రామాల్లో, సిర్గాపూర్ మండలంలోని కడ్పల్‌లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రా లను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ధాన్యం కొనుగోలు విషయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురవకుండా ధాన్యాన్ని కొ నుగోలు చేస్తున్నదన్నారు. ఏ గ్రేడ్ మొదటి రకం ధాన్యానికి రూ.2060, బీ గ్రేడ్ రెండో రకం ధాన్యానికి రూ.2040 మద్దతు ధరను కల్పిస్తున్నదన్నారు. కాబట్టి రైతు లు దళారు లను నమ్మి మోసపోకుండా.. ప్రభుత్వ కొను గోలు సెంట ర్లలోనే విక్రయించాలన్నారు. రైతులు ఆందోళన చెందొద ్దని.. చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంద న్నారు. కాగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు చర్యలు చేప ట్టాల న్నారు. లారీల సమస్య గాని, గోన సంచుల సమస్య గాని, తూకం వేసే దగ్గర ఎలాంటి అవకాతవకలు జరగకు ండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం చైర్మెన్ సంగారెడ్డి, సర్పంచ్ కిష్టారెడ్డిలు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ రామ్‌సింగ్, ఎంపీ పీలు గుర్రపు సుశీల అంజయ్య, మహిపాల్ రెడ్డి, జెడ్పీటీసీలు నరసింహా ండ్డి, రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ పట్లోళ్ల సంగారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, రైతుబంధు అధ్యక్ష ులు దుర్గారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు అలీ, మండల కోఆప ్షన్ సభ్యులు గని, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సాయిబాబా గౌడ్, మండల తహసిల్దార్ నాగేశ్వరరావు, ఏపీఎం సాయిలు పాల్గొన్నారు.



టీచర్స్‌కు సీపీఆర్‌పై ట్రైనింగ్

నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉపాధ్యాయులకు, ద్వారక గ్రూప్ మెంబర్స్‌కి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వ ర్యంలో శనివారం సీపీఆర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ.. ఇటీవల మధ్యకాలంలో యువక ులలో ఎక్కువగా గుండెజబ్బు రావడంతో హఠా న్మరణం చెందుతున్నారన్నారు. ఈ గుండె జబ్బు పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించడం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన ్నారు. ఎవరికైనా అనుకోకుండా కాళ్లు తిమ్మిర్లు రావడం, ఛాతిలో నొప్పి రావడం లాంటి లక్షణా లతో స్పృహ కోల్పోతే.. వెంటనే వారి ముక్కు దగ్గర పల్స్, చేతినాడి చెక్ చేయాలన్నారు. ఎవరై నా భోజనం చేసే సమయంలో స్పృహ కోల్పోతే వారి గొంతు, ముక్కు చెక్ చేయాలన్నారు. పల్స్ ఆగిపోతే మొదట వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించాలన్నారు. 108 అంబు లెన్స్ సిబ్బంది (ఏఈడి) ఆటోమేటర్ ఎక్ట్రా బ్లర్ డిపిబ్ లేటర్ అనే మిషన్ తీసుకొని ఘటనా స్థల ానికి చేరుకుంటారు. అంతకుముందు స్పృహ కోల్పోయిన వ్యక్తి ఛాతి మధ్యలో ఎడమ చేతితో బ్లాక్ చేసి ఒక్క నిమిషానికి సుమారు 120 సార్లు గట్టిగా ప్రెస్ చేయాన్నారు. అనంతరం దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి తరలించా లన్నారు. గుండె జబ్బుపై ఏఎన్ ఎంలు, అంగ న్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యా యులు, రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు ప్రాక్టికల్‌గా హాండ్స్‌తో ఎలా బ్లాక్ చేసి నొక్కాలో చూయించారు. ఈ కార్యక్రమంలో వీ హెచ్ఎన్ నిర్మల, హెల్త్ సూపర్వై జర్ సుగుణ, స్టాఫ్ నర్స్ లు, ఫార్మసిస్ట్ జ్ఞానదేవ్, ఎంపిహెచ్ఎ తారాస ింగ్, రామ్‌చందర్, ఏఎన్ఎంలు, అంగ న్వాడీల ు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పటాన్‌చెరు శాసనస భ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ఇసుక బావి కాలనీకి చెందిన సీనియ ర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్‌రావు 40 మంది కార్యక ర్తలతో కలిసి శుక్రవారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సమ క్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలోనే రాష్ట ్టాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దారని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసు ్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, కౌన్సిలర్ కవిత శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్య క్షులు బాల్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లేష్, గోపాల్, జగదీష్, ప్రమోద్ రెడ్డి,యూనిస్, సీనియర్ నాయకులు కాలప్ప, ప్రశాంత్ రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ బాల్య సంరక్షణ దినోత్సవం



నవ తెలంగాణ-దౌల్తాబాద్ : జాతీయ బాల్య సంరక్షణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని మొదటి, నాలుగవ అంగన్వాడి కేంద్రాల్లో, మండల పరిధిలోని సూరంపల్లి, శేరిపల్లి బందారం పాఠశాలలో తల్లులకు, బాలింతలకు అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అవగాహణ కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ సంరక్షణ అభ్యాసం యొక్క పునాది, అభివృద్ధి, అభ్యాస లక్ష్యాలు, ప్లానింగ్, ప్రాక్టీసెస్ గురించి వివరించారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్వాడి కేంద్రాల్లో కూడా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ముత్యంగారి యాదగిరి, అయ్యగారి నర్సింలు, వంచ స్వప్న జనార్ధన్ రెడ్డి, దౌల్తాబాద్ ఎంపీటీసీ ఆది వనిత, శేరిపల్లి బందారం ఎంపీటీసీ నవీన్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు నాగరాజు అంగన్వాడి ఉపాధ్యాయురాలు సులోచన, బ్యాటరిప్రతిభ, చిందం బాలవ్వ,నాగరాణి, జంగం రజిని కుమారి, రోడ్ల కవితతోపాటు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
6

సిద్దిపేట

ఆదివారం 30 ఏప్రిల్ 2023

చలో హైదరాబాద్ బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ


నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



మే 7న సరూర్ నగర్ స్టేడియంలో జరిగే తెలంగాణ భరోసా సభ గోడపత్రిక కరపత్రాలు శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి ఎలగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు , జిల్లా మహిళా కన్వీనర్ పులి నీరజ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తొందుర్ సాయి తేజ, కార్యదర్శి కలకోటి వెంకన్న, మండల అధ్యక్షులు దుంద్ర రాంబాబు, సైదాపూర్ జేరిపోతుల రాజు, చిగురుమామిడి చిట్టల సతీష్, అక్కన్నపేట పొడిసెట్టి అరవింద్, గడిపే బిక్షపతి, రాయి కుంట మహేష్ పాల్గొన్నారు.

పౌరుల హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు


నవతెలంగాణ-మద్దూరు



పౌరుల హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని దూల్మిట్ట తహ సీల్దార్ గోపాల్ మద్దూరు ఎస్సై నారాయణలు అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ పౌరుల హక్కులకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఎవరినైనా కులం పేరుతో దూషించినా వారిపై కేసులు నమోదు అవుతాయని తెలిపారు. అంటరానితనం, సమానత్వం, భారత రాజ్యాంగ పౌర హక్కుల వినియోగం, నవ సమాజ నిర్మాణం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుబ్బుడు దీపిక, వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పోతరాజు, మధు, ఆర్ఐ ఐలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మే 7న చలో హైదరాబాద్


నవతెలంగాణ-నంగునూరు



మే 7న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు రంగదాం భాను కోరారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సర్కిల్‌లో తెలంగాణ భరోసా సభ గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రంగదాం భాను మాట్లాడుతూ నంగునూరు మండలం తరపున 500 మందికి తగ్గకుండా తెలంగాణ భరోసా సభకు హాజరవుతామని తెలిపారు. కుమారి మాయావతి నేతృత్వంలో డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వం బలోపేతం చేసేందుకు మండల పక్షాన ప్రతి ఒక్కరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కన్వీనర్ పంజా లావణ్య నంగునూరు సెక్టార్ అధ్యక్షులు నీల రాకేష్, నర్మెట సెక్టార్ అధ్యక్షులు ఖాతా మహేష్, యాదవ్వ, భూపాల్, కృపాకర్, బాబు, హసీబ్, కళ్యాణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ సీఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం

నవతెలంగాణ-రాయపోల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగించడం జరిగిందని బేగంపేట ఎస్ఐ అరుణ్ పేర్కొన్నారు. శనివారం బేగంపేట పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కల్ గ్రామానికి చెందిన గడ్డం రాజు తన ఫోన్ పోగొట్టుకున్నాడు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొనిపోయిన, వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని బంజేరుపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యం తడిచిందని అధైర్య పడవద్దని, ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. వర్ష కురవడం వల్ల ధాన్యం తడుస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయలక్ష్మి, ఏపీఎం శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సేవలు వెలకట్టలేనివి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖాత గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఏడు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యుడు పి.మోహన్ సేవలు గొప్పగా ఉన్నాయని తల్లి దండ్రులు కితాబిచ్చారు. శనివారం పాఠశాల నుంచి విద్యార్థులను నవోదయ పరీక్షకు తీసుకెళ్లి మళ్ళీ సాయంత్రం ఇంటి దగ్గర వదిలిపెట్టారు. పాఠశాలలో పనిచేస్తునే ప్రతి సంవత్సరం నవోదయ ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇంత శ్రద్ధ తీసుకోవడం తానెప్పుడూ చూడలేదని గ్రామ సర్పంచ్ చల్ల దశమంత రెడ్డి తెలిపారు. ఖాతా గ్రామ ఐదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రులందరు ఉపాధ్యాయుడు మోహన్‌కు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవు

మర్కుక్ ఎస్ఐ హరీశ్

గణేష్‌పల్లిలో పౌరహక్కుల దినోత్సవం



నవతెలంగాణ-మర్కుక్ : అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని మర్కుక్ ఎస్ఐ హరీశ్ అన్నారు. శనివారం మండల పరిధిలో గణేష్ పల్లి గ్రామంలో సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో బాల్య వివాహాలు, బడిఈడు పిల్లలను వెట్టి చాకిరి చేయిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. వృద్దులైన తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత వారసులపై ఉందన్నారు. భ్రూణహత్యలు చేస్తే కటకటాల పాలు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుట్ట మహేష్, ఆర్ఐ నర్సింలు, ఏఎస్ఐ పరిపూర్ణ నంద చారి, అంగన్వాడి టిచర్, వార్డు సభ్యులు, అశావర్కర్, మహిళల సంఘాల సభ్యులు, గ్రామస్థులు, తదితరులున్నారు.

పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి















సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

రెండో రోజు జూనియర్ కార్యదర్శుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-చేర్యాల : పంచాయతీ జూనియర్, అవుట్ సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, విధులు నిర్వహిస్తూ చనిపోయిన కార్యదర్శుల కుటుంబాలలో అర్హత కలిగిన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీపీఐ(ఎం) పూర్తి మద్దతు, సంఘీభావం తెలుపుతున్నట్లు వెంకట మావో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ జూనియర్ , ఔట్సోర్సింగ్ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఎంతో ఓపికతో ప్రజల సమస్యలు, గ్రామ సమస్యలను పట్టించుకొని గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో కార్యదర్శులు కీలక పాత్ర వహించారన్నారు. వీరి శ్రమ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి, గ్రామపంచాయతీలకు జాతీయ అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. తమ ఉద్యోగ ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న జూనియర్, ఔట్సోర్సెస్ కాంట్రాక్టు కార్యదర్శులకు ఇచ్చిన మాట తప్పి వ్యవహరించడం ప్రభుత్వానికి తగదన్నారు. వెంటనే గ్రామాల అభివృద్ధి, ప్రజలను దృష్టిలో ఉంచుకొని వెంటనే వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యదర్శుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు పట్టుదలతో పోరాడాలని, పోరాటానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతునిస్తుందని, అంచలంచలుగా ఈ పోరాటాన్ని ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, కార్యదర్సులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని శనివారం నంగునూరు ఎంపీడీఓ కార్యాలయం రెండవ రోజు సమ్మె చేపట్టారు. వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా జేపీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కార్యదర్శుల రెగ్యులరైజ్ విషయంపై ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. నాలుగు సంవత్సరాల కాలం పూర్తయినందున గత 15 రోజుల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె బాట పట్టామన్నారు, ఇప్పటికైనా కార్యదర్శుల నాలుగు సంవత్సరాల పనితనం గుర్తించి పరీక్ష నోటిఫికేషన్ లో ప్రభుత్వం పేర్కొన్న విధంగా అందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శ్రీకాంత్, సుద్దాల శ్రీకాంత్, మహిళ అధ్యక్షులు పద్మ, మండల పంచాయతీ కార్యదర్శులు మహేష్, కుమార స్వామి, అమరేందర్, మల్లిఖార్జున్, సాయితేజ్విసిని తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-ములుగు : ములుగు మండల జూనియర్ కార్యదర్శులు, ఔట్సోర్సింగ్ కార్యదర్శుల తమ రెగ్యులర్ విషయమై ప్రొబేషన్ పీరియడ్ డిక్లేర్ చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలని, గత 15 రోజుల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడంతో మండల పంచాయతీ కార్యాలయం ఎదుట సమ్మె కార్యక్రమం చేపట్టారు, జీవో వచ్చేవరకు సమ్మె తప్పకుండా చేస్తామని ఇప్పటికైనా కార్యదర్శుల నాలుగు సంవత్సరాల కష్టం గుర్తించి ఎగ్జామ్ నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొన్న విధంగా అందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు, రెగ్యులర్ చేశారు. ఇంకా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పనిచేస్తామని తెలియజేస్తున్నారు. మండల అధ్యక్షులు యం. సతీష్రెడ్డి,జనరల్ సెక్రటరీ బాల చంద్ర%శీ% మరియు మండల మహిళా అధ్యక్షురాలు మాధురి అందరూ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తెలంగాణ హుస్నాబాద్ రూరల్ : జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని పంచాయితీ కార్యదర్శులు శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట రెండవ రోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబిషన్ పీరియడ్ ఏప్రిల్ 12తో 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. రెగ్యులర్ జీవో ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాకేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, పృథ్వీరాజ్, శారద,రాజమ్మ, కల్పన, జ్యోతి, రాజమ్మ, వనితపాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్ : రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని, వారి డిమాండ్లను నెరవేర్చాలని రాయపోల్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పల్పనూరి వెంకట నరసింహారెడ్డి కోరారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె న్యాయబద్ధమైన సమ్మె అని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్లతో పాటు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. జాతీయ స్థాయిలో గ్రామ పంచాయతీ అవార్డుల్లో 13 అవార్డులు తెలంగాణకే వచ్చాయని, వారి శ్రమను గుర్తించి సీఎం కేసీఆర్ వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. సమ్మెకు మండల పరిధిలోని సర్పంచ్లందరూ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. అలాగే సమ్మెలో ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గ్రామాలలో విధులు నిర్వహించడానికి ఇన్చార్జి తీసుకోలేమని సీనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్‌కు వినతి పత్రం అందజేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ సర్పంచ్ మద్ద ప్రవీణ్, సీనియర్ పంచాయతి కార్యదర్శులు పరమేశ్వర్, సతీష్, రాధ, శివ కుమార్, యాదగిరి, మాధవి, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీమాన్, రాజేష్, జావేద్, నాగరాజు, విజయ్, నితీష్, గణేష్, ప్రసాద్, మాశుం ఆలీ, భాగ్యలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంతవరకు పోరాటం ఆపేది లేదని మర్కుక్ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్‌లో చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత అధికారులు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఓపీఎస్‌లకు బెదిరింపులకు పాల్పడడం బాధాకరమన్నారు. మండలంలోని సర్పంచులు మద్దతు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు శైలేష్, కార్యదర్శి సిద్దేశ్వర్, మహిళ అధ్యక్షులు రేఖ, రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, మహేందర్, నీలిమ, సంగీత, రోజా, వాణి, శ్వేత తదితరులున్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేస్తూ జీవో విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో పంచాయతీ కార్యదర్శులు రెండో రోజు శనివారం సమ్మెను నిర్వహించారు.మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు వెంకట స్వామి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా తమ సేవలు వినియోగించు కున్న ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు నరేష్, రణం ప్రత్యక్ష, విమల, సతీష్, యాదగిరి, హంసకేతన్, బిక్షపతి, అర్జున్, ప్రవీణ్, మనోజ్, గోపి, రాజేష్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

నవతెలంగాణ-మిరు దొడ్డి



ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌లు అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలయాల అభివృద్ధికి కృషి చేసింది లేదని ఆరోపించారు. శనివారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ లు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధి కోసం ఆలోచించలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని గ్రామాల్లో ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయానికి వచ్చిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు శాసనమండలి చైర్మన్ బండ ప్రకాష్‌కు ఆలయ నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలు, డిసిసిబి డైరెక్టర్ వెంకటయ్య, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, అంజిరెడ్డి, నరేష్, మల్లేశం పలువురు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం పట్ల రోజు వరుస కథనాలు పత్రికలలో రావడంతో స్పందించిన సిద్దిపేట జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కాశీనాథ్ వెంటనే ఆసుపత్రిని తనిఖీ చేయాలని హుస్నాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సౌమ్యను ఆదేశించడంతో ఆమె శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పత్రి సమస్యలను పరిశీలించి రికార్డులను పరిశీలించినట్లు ఆమె తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి సజావుగా జరుగుతుందని ఆమె తెలిపారు విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది విధులకు సరిగా హాజరయ్యే విధంగా డాక్టర్ చూసుకోవాలని ఆమె సూచించారు. ఆసుపత్రిలో త్రాగునీరు సమస్యపై సంబంధిత కాంట్రాక్టర్‌ను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. డాక్టర్ రజిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడుగా పాతుకుల వెంకటేశం

నవతెలంగాణ-తొగుట



గొర్ల కాపరుల సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా పాతుకుల వెంకటేశం నియమించామని రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ నియామక పత్రాన్ని అధ్యక్షునికి అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాతుకుల వెంకటేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా ఎంపిక చేసినందుకు యాదవ సంఘం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్న గొర్ల కాపరులు సంక్షేమ సంఘలకు తన వంతు సహకారం అందిస్తా మన్నాడు. నూతన అధ్యక్షుడిని మార్కెట్ కమిటీ చైర్మన్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ సభ్యులు పయ్యావుల రాములు యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ల ఐలయ్య తొగుట మా ర్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, చందా పూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నరిశెట్టి మల్లేశం యాదవ్, లింగాపూర్ కొర్ల కావరుల సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మిడిదొడ్డి మండల యాదవ సంఘం అధ్యక్షులు అర్జున్, తొగుట గొర్ల యాదవ సంక్షేమ సంఘం బండారు మల్లేశం యాదవ్ పాల్గొన్నారు.

షర్మిలను కలిసిన మండల కన్వీనర్

నవతెలంగాణ-నంగునూరు

వైఎస్సార్ టీపీ అధినేత్రి వై.యస్. షర్మిలను వైఎస్సార్ టీపీ నంగునూరు మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ కలిశారు. శనివారం జనగామ జిల్లా బచ్చన్న పేట మండలం అలీంపూర్,గంగాపూర్ గ్రామాల్లో వడగండ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించారు. రైతుల పరిస్థితి గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అధినేత్రి కృషి చేస్తానని భరోసా ఇచ్చినట్లు ఇమ్రాన్ తెలిపారు. ఆయన వెంట నాయకులు బడుగు సదానందం పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి

నవ తెలంగాణ-మిరుదొడ్డి



రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతుందని ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగము చేసుకోవాలని సూచించారు. మిరుదొడ్డి మండలం అల్వాల ధర్మారం గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వడగళ్ల వర్షంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్నదాతలకు ఇబ్బందులు కలవకుండా చూడాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోస పోకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒక క్వింటాలు వరి ధాన్యానికి ప్రభుత్వం రూ.2060ల గిట్టుబాటు ధర అందిస్తుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్ కిష్టయ్య ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి, పుష్ప బాగులు, ఎంపీటీసీ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మల్లేశం ఏపీఎం కృష్టారెడ్డి, సీసీ బాలరాజు ప్రభాకర్ వివోఏలు సత్తిరెడ్డి యమునా పాల్గొన్నారు.

భద్రాచలం ముత్యాల తలంబ్రాల పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో శ్రీ మహాలక్ష్మి హెూమ్స్‌లో శనివారం నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అధ్యక్షతన ముత్యాల తలంబ్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఆధ్వర్యంలో ఇటీవల కోటి గోటి తలంబ్రాలు ఒలిచి భద్రాచలంలో శ్రీ సీతారామ కళ్యాణంకు అందజేసి మళ్ళీ గజ్వేల్‌కు వంద కిలోల తలంబ్రాలు తీసుకువచ్చి వాటిని భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ రామనామం శాశ్వతమైనదన్నారు. రామ నామాన్ని పలికినా, లిఖించినా పుణ్యం కలుగుతుందన్నారు. రామకోటి రామరాజు ప్రజలను భక్తి మార్గం వైపు మళ్ళించే విధంగా కృషి చేస్తూ రామ నామాలను లికింపజేస్తూ మరో రామదాసుగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. రామకోటి రామరాజు భద్రాచలం తలంబ్రాలు తీసుకువచ్చి భక్తులకు అందజేయడం అభినందనీయమన్నారు. కాశీ నుంచి తీసుకొచ్చిన రుద్రాక్షమాలతో రామకోటి రామరాజును ఈ సందర్భంగా సన్మానించారు. ముత్యాల తలంబ్రాలను తీసుకున్న మహిళా భక్తులు మాట్లాడుతూ భద్రాచల తలంబ్రాలు మాకు అందడం ఎన్ని జన్మల పుణ్యఫలమో అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నందు పంతులు, సిద్ది బిక్షపతి, అయిత సత్యనారాయణ, దూబకుంట మెత్రాములు, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, శ్రీహరి, సంతోష్, కృష్ణమూర్తి, అంజయ్య మంగలపల్లి హనుమంతు ఆర్యవైశ్య నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్వాడీలో చిన్నారులకు మెరుగైన ఆరోగ్యం

నవ తెలంగాణ-రాయపోల్



చిన్నారి బాలలకు అంగన్వాడి కేంద్రాలలోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, అంగన్వాడీ కేంద్రంలోనే చిన్నారి విద్యార్థులకు భవిష్యత్తు బాటలు వేయడం జరుగుతుందని రాయపోల్ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, సూపర్వైజర్ షబానాలు అన్నారు. శనివారం మండలంలోని రామారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పాఠశాల వార్షికోత్సవంలో బాగంగా ఈసీసీఈడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొని పిల్లల చేత చేయించిన కార్యక్రమాలను తిలకించడం జరిగింది. ప్రగతి రికార్డులు అందించారు. అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి పిల్లల తల్లిదండ్రులకు తెలుపుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలియపరచడం జరిగింది. ఇక్కడ నేర్చుకున్న విషయాలు పిల్లలకు ఎంతగానో పాఠశాలకు వెళ్లిన తర్వాత ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆటపాటలతో అందించిన విద్య పిల్లలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండేలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంజరి సరోజన హనుమంతు, పంచాయతీ కార్యదర్శి, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు,ఆయాలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-దౌల్తాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని దౌల్తాబాద్ వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉప్పరపల్లి చెందిన చింతల సత్తయ్య కుటుంబ సభ్యులకు రూ.26 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వేలాదిమంది పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకోవడం జరిగిందని ఆయన సూచించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శాస్త్రా చికిత్స చేసుకున్న వారందరూ ప్రభుత్వం ఉచితంగా అందించే ముఖ్యమంత్రి సహాయ నిధిని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి సర్పంచ్ కనాలి చిత్తారి గౌడు, ఉమ్మడి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రామ గౌని నాగరాజు గౌడు, ఉప్పరపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గొల్ల రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

20 లక్షల బీమా చెక్కు పంపిణీ



నవతెలంగాణ-కౌడిపల్లి

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చిట్కుల్ శాఖ ఆధ్వర్యంలో రూ.20 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. కౌడిపల్లి మండలం భుజరంపేట గ్రామానికి చెందిన బక్క శ్యామయ్య మృతి చెందడంతో నామిని భార్య కిష్టమ్మకు మేనేజర్ చంపాలాల్ భీమా చెక్కు అందజేశారు. మండలంలోని రైతులందరూ ఇన్సూరెన్స్ చేసుకొని ప్రభుత్వ సహాయం పొందాలన్నారు. వచ్చే ఇన్సూరెన్సోనైనా కుటుంబాలకు బీమా ఉంటుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనజ శ్యాంసుందర్, ఎంపీటీసీ సత్తయ్య, బ్యాంకు అధికారులు దిలీప్ రైతులు ఉన్నారు.

పెద్దమ్మ తల్లి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



ఎంపీపీ ఆహ్వానం

నవతెలంగాణ-చేగుంట

ఉమ్మడి చేగుంట మండలం పోతాన్ పల్లి గ్రామంలో మే 1వ తేదీన శ్రీ పెద్దమ్మ తల్లి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవుతాయి. మూడు రోజులు జరిగే ఈ మహోత్సవాలకు శనివారం చేగుంట మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ మాసుల శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రాన్ని నేరుగా అందజేశారు. గురువారం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం, ఒడిబియ్యాలు, అమ్మవారికి బోనాలు, ఎడ్ల బండ్లు తిరుగుట, గావ్, కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష సిద్ది రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,లక్ష్మణ్, సిద్ధ రాములు, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల భాదతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నంగునూరు



అప్పుల భాదతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండంరాజ్ పల్లి గ్రామంలో జరిగింది. రాజ గోపాల్ పేట ఎస్సై ఎల్.రాజు గౌడ్ తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొండంరాజ్ పల్లి గ్రామా నికి చెందిన బండి బాల కొమురయ్య (45) గత సంవత్సరం తన కూతురు పెళ్లి కోసం తెచ్చిన అప్పులు పెరిగాయి. దీంతో శివారులోని తన వ్యవసాయ పొలానికి శుక్రవారం సాయంత్రం వెళ్లి గుర్తుతెలియని పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం మృతుని భార్య బండి స్వరూప చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు

తెలంగాణతల్లి విగ్రహం ఆవిష్కరించిన ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - న్యాల్‌కల్

మండలంలోని మంజీర నది తీరాన రాఘవపూర్ - ఉన్నాపూర్ శివారులో గరుడ గంగా కుంభమేళా ఉత్సవాల్లో శనివారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాకిజన్‌వాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ శకుంతల వీరారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇండ్లు మంజూరు చేయాలని సర్పంచ్ కోరగా మంత్రి 120 ఇండ్లు గ్రామానికి వెంటనే మంజూరు చేశారు. సిసి రోడ్లు, నక్షబాట రోడ్డు, కరెంటు విద్యుత్ పోల్స్ కోసం 50 లక్షలు నిధులను వెంటనే మంజూరు చేసినట్లు ప్రకటించారు. జహీరా బాద్ ఎంపీ బిబి పాటిల్, ఎమ్మెల్యే కె.మాణిక్ రావు, భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, ఎస్పి రమణ కుమార్, డీఎస్పీ రఘు, టిఎస్ఎమ్డిసి ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పటేల్, తన్వీర్, ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు



రవీందర్, మండల నాయకులు నరసింహారెడ్డి గౌసొద్దిన్ గ్రామాల ప్రజలు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిజాంపేట



అకాల వర్షాలకు కారణంగా ఇండ్లు ధ్వంసమైన బాధితులను శనివారం మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ పరామర్శించారు. గ్రామానికి చెందిన గుడ్ల రవి, కొమ్మట లక్ష్మణ్, బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 5500 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు ధ్వంసమైన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందించే సాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇండ్లు కూలిపోయిన బాధిత కుటుంబాల వివరాలను ఆర్ఐ గంగాధర్ గౌడ్ స్వీకరించి పై అధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. అనంతరం నార్లపూర్ గ్రామానికి చెందిన రాజు అతని ఆరోగ్య పరిస్థితి బాగోలేనందున రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మెట్టుశివ, జీపి స్వామి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, తాడెం శ్రీకాంత్, టంకరి ప్రశాంత్, మిరుదొడ్డి బాబు, రమేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, నీలం తిరుపతి, గురువయ్య, పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొండపాక



గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్ధిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుకునూర్ పల్లి ఎస్ఐ పుష్ప రాజ్ తెలిసిన వివరాల ప్రకారం కుకునూర్ పల్లి మండల కేంద్రానికి చెందిన గంగిశెట్టి పెంటయ్య(65) శనివారం టిఫిన్ చేయడానికి రోడ్డు దాటుతుండగా సిద్దిపేట నుంచి వస్తున్న గర్తుతెలియని వాహనం ఢీకొట్టగా తలకు బలమైన గాయమైంది. తగలడంతో అక్కడిక్కడి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యప్తు చేస్తున్నమని తెలిపారు

తొగుట బాధితున్ని పరామర్శించిన నాయకులు

ప్రమాదానికి గురైన బాధితున్ని పరామర్శించిన నాయకులు



నవతెలంగాణ-తొగుట : మండలంలోని ఎల్.బంజేరు పల్లి గ్రామానికి చెందిన కాముల్ల నాంపల్లి ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. సిద్దిపేట శుశ్రుత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగై న వైద్యం అందించాలని డాక్టర్ మురళి కృష్ణను కోరారు. పరామర్శించిన వారిలో సొసైటీ డైరెక్టర్ అల్వాల కృష్ణాగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-చేగుంట : ఏబీసీడీ వర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమం ఆగబోదని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైలారం రామచంద్రం మాదిగ అన్నారు. హైదరాబాదులో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి చేగుంట మండలం నుంచి ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైలారం రామచంద్ర మాదిగ, జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాసులు సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ, వర్గీకరణ, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

ఐఏఎస్‌ను చంపిన ఆనందమోహన్ విడుదల చేయడం సిగ్గుచేటు



నవతెలంగాణ-చేగుంట : ఐఏఎస్ అధికారి జి.కృష్ణయ్య హత్య కేసు నిందితుడు ఆనంద్ మోహన్‌ను జైలు రూల్స్ మార్చి, విడుదల చేయడం సిగ్గుచేటని చేగుంట బిఎస్పి మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ తీవ్రంగా ఖండించారు. చేగుంట పట్టణ కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ 1994 సంవత్సరానికి చెందిన ఐఏఎస్ బ్యాచ్ అధికారి జి కృష్ణయ్యను బీహార్లో అత్యంత దారుణంగా హత్య చేసిన గ్యాంగ్ స్టార్ ఆనంద్ మోహన్‌ను విడుదల చేయడం, దళిత వ్యతిరేక చర్య అని దుయ్యబట్టారు. కృష్ణయ్యకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా, బిఎస్పి పార్టీ పోరాడుతుందన్నారు. ఒక దళిత వర్గానికి చెందిన ఐఏఎస్ అధికారి హత్యకు గురైతే, ఆయన పక్షాన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని, నిందితుడిని విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ, బీహార్ ముఖ్యమంత్రికి ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. దీనిపై స్పందించకపోగా నితీష్ కుమార్‌తో కలిసి తిరుగుతున్నారని, ఒక పక్క దళితబంధు పథకం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టి దళితులకు బంధువుగా ప్రకటించుకునే ముఖ్యమంత్రి ఈ విషయంలో ఎందుకు మాట్లాడడంలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు 10,20 కోట్లు ఖర్చు పెట్టి గెలిచాక, వందల కోట్ల విలువైన భూ దందాలు చేస్తున్నారని ఆరోపించారు.

అకాల వర్షంతో గూడు కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల



గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వడగండ్ల వర్షానికి మండల పరిధిలోని ఆకునూరు గ్రామం నిరుపేద కుటుంబాలకు చెందిన కూలిపోయిన గాజుల చంద్రం, మిరుదొడ్డి తిరుపతి ఇండ్లను శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ సందర్శించి, పరిశీలించారు. అనంతరం ఆ కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీపురు రేఖ, వార్డు సభ్యుడు జక్కు యాదగిరి, తాటికొండ శేఖర్,పోరండ్ల వెంకటేష్, గాజుల సాయి, పొట్లపల్లి ప్రశాంత్, ఉదయ్ కుమార్, ప్రవీణ్,బాబు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-తొగుట



బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వేంకట్రావుపేట గ్రామానికి చెందిన ఈదుగళ్ల ఎల్లవ్వ అనారోగ్యంతో మరణించింది. మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలుతో కలిసి ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4 వేల ఆర్థిక సహాయం అం దించారు. పరామర్శించిన వారిలో రైతుబంధు అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగారి శివయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగల్ల పర్శరాములు, నాయకులు ఎర్రోళ్ల చంద్రం, స్వామి, బాలనర్సయ్య, ఎల్లం, కల్లెపు నరేష్, రాజు తదితరులు ఉన్నారు.

పేద ప్రజలకు కళ్యాణ లక్ష్మి ఒక వరం

నవతెలంగాణ-మద్దూరు



పేద ప్రజలకు కళ్యాణ లక్ష్మి ఒక వరమని ధూల్మిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గోపాల్ తో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులను సర్పంచ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆమె తెలిపారు కల్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్లు చేసే ఎంతోమంది పేద ప్రజలకు ఒక వరమనే ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఐలయ్య యూత్ మండలాధ్యక్షుడు బడుగు సాయిలు తదితరులు పాల్గొన్నారు.